www.quicktodaynews.com

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY

తెలుగు దిన పత్రిక




EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 151 | బుధవారం, ఫిబ్రవరి 21 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8



## దశాబ్దాలుగా వారసత్వ రాజకీయాల్లో మగ్గిన
# కాశ్మీర్

- ఆర్టికల్ 370 రద్దుతో రాష్ట్రంలో నవ్యపథం
- అడ్డుగోడ తొలగడంతో పురోగామి దిశగా పయనం
- దేశాభివృద్ధి అంటే.. కాశ్మీర్ అభివృద్ధి కూడా
- కాశ్మీర్‌లో పలు అభివృద్ధి పనులకు మోడీ శ్రీకారం

వారతస్వ రాజకీయాలపై ఘాటు విమర్శలు

- 370 ఆర్టికల్ సినిమాపై ప్రస్తావన

**జమ్మూ,(క్విక్ టుడే) :** దశాబ్దాల తరబడి వంశపారంపర్య రాజకీయాల భారాన్ని జమ్మూ కశ్మీర్ భరించాల్సి వచ్చిందని ప్రధాని మోడీ అన్నారు. ఆ రాజకీయ నేతలు వారి కుటుంబాల గురించి మాత్రమే ఆలోచించేవారని, అయితే ..ఇప్పుడు అలాంటి పరిస్థితుల నుంచి విముక్తి లభిస్తున్నందుకు సంతోషంగా ఉందని వ్యాఖ్యలు చేశారు. కొన్నేళ్లుగా జమ్ము కశ్మీర్‌ను ఎవరూ పట్టించుకోలేదని.. ఇవాళ ఇక్కడి నుంచి అభివృద్ధి పనుల్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మంగళవారం జమ్మూ నుంచి ఐఐటీ, ఐఐఎం, నవోదయ లాంటి విద్యాసంస్థలను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. జమ్ముకశ్మీర్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం. త్వరలో వికసిత్ కశ్మీర్‌కల సాకారం అవుతుంది. మోదీ గ్యారెంటీ అంటే ఇలా ఉంటుంది అని అన్నారు. అభివృద్ధి చెందిన భారత్ అంటే

మిగతా 2లో...

## మార్చిలో ఎన్నికల
# నోటిఫికేషన్

### - సర్వసన్నద్ధంగా కేంద్ర ఎన్నికల సంఘం



**న్యూఢిల్లీ,(క్విక్ టుడే) :** సార్వత్రిక ఎన్నికలతేదీలపై కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు దాదాపు పూర్త యినట్లు తెలుస్తోంది. ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ప్రకటించారు. ఈ క్రమంలో త్వరలోనే నోటిఫికేషన్ వెలువడుతుందని ప్రచారం సాగుతోంది. గత లోక్‌సభ ఎన్నికలకు 2019 మార్చి 10న షెడ్యూల్‌ను ప్రకటించారు. ఏప్రిల్ 11 నుంచి మే 19వ తేదీ వరకు ఏడు దశల్లో పోలింగ్ జరిగింది. మే 23న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించారు. ఈసారి కూడా ఏప్రిల్-మే నెలల్లోనే ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. షెడ్యూల్ ప్రకటించగానే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఈ నేపథ్యంలో లోక్‌సభ, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఈసీ గత కొన్ని రోజులుగా రాష్ట్రాల్లో వరుస పర్యటనలు చేస్తున్న విషయం తెలిసిందే. రాజకీయ పార్టీలు, స్థానిక అధికారులతో సమావేశాలు నిర్వహించిన అధికారులు షెడ్యూల్‌ను సిద్ధం చేసినట్లు సమాచారం. మార్చి 9వ తేదీ తర్వాత ఈసీ ఎన్నికల తేదీలను ప్రకటించే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దేశవ్యాప్తంగా లోక్‌సభతోపాటు

మిగతా 3లో...




## తెలంగాణకు రక్ష...
# బీఆర్ఎస్

- పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుదాం
- కాంగ్రెస్ హామీల అమలు కోసం పోరాటం చేస్తాం
- మహబూబ్ నగర్ ఎంపీ స్థానం బీఆర్ఎస్ గెలవాలి
- తన్నీరు హరీశ్ రావు
- షాద్ నగర్ లో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం



**హైదరాబాద్,(క్విక్ టుడే) :** బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణకు రక్ష అని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం షాద్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో హరీశ్ రావు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ కోసం సిరిపురం యాదయ్య ప్రాణాలు త్యాగం చేసిన రోజని గుర్తు చేశారు. చావు నోట్లో తల పెట్టి కేసీఆర్ తెలంగాణ సాధించారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ కారులపై తుపాకి ఎక్కుపెట్టిన వ్యక్తి సీఎంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. షాద్ నగర్ ఉద్యమంలో ఎంతో క్రియాశీలకంగా పాల్గొందని, బీఆర్ ఎస్ పార్టీకి కూడా అండగా ఉందన్నారు. అధికారం, ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఎప్పటికి ప్రజల పక్షం ఉందామన్నారు. వారి వెంట పడి హామీలు అమలు చేసేదాకా వదిలిపెట్టమన్నారు. అసెంబ్లీ ఎన్నికలు బీఆర్ఎస్ కు కేవలం స్పీడ్ బ్రేకర్ మాత్రమేనని, మళ్లీ స్పీడ్ అందుకుంటామన్నారు. కేఅర్ఎంబికి ప్రాజెక్టులు అప్పగించారని, కేసీఆర్ నల్లగొండలో గర్జిస్తే అసెంబ్లీలో తీర్మానం చేశారన్నారు. గ్యారెంటీలు నమ్మాలని బాండ్ పేపర్లు రాసిచ్చారు కానీ మోసం చేస్తున్నదన్నారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో హామీల

మిగతా 2లో...

## తెలంగాణలో మూడు రాజ్యసభ
# సీట్లు ఏకగ్రీవం

### రేణుకాచౌదరి,అనిల్, వద్దిరాజుల ఎన్నిక







**హైదరాబాద్,(క్విక్ టుడే) :** రాజ్యసభ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ గడువు మంగళవారం సాయంత్రం ముగియడంతో తెలంగాణ నుంచి పోటీలో ఉన్న ముగ్గురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలో 3 స్థానాలకు కాంగ్రెస్ నుంచి ఇద్దరు, బీఆర్ఎస్ నుంచి ఒకరు బరిలో నిలవగా.. ఎన్నిక ఏకగ్రీవమైంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నుంచి వద్దిరాజు రవిచంద్ర నామినేషన్లు దాఖలు చేశారు.

మిగతా 3లో...



## మేడారంలో ఘనంగా
# ఏర్పాట్లు

### జాతరకోసం 105 కోట్ల నిధులు - అన్నిశాఖల అధికారుల సర్వసన్నద్ధం

**మేడారం,(క్విక్ టుడే) :** రాష్ట్ర ప్రభుత్వం మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరను గిరిజన సాంప్రదాయాల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లలో పూర్తి చేసింది. భక్తులకు ఎటువంటి లోటుపాట్లు జరగద్దనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి 105 కోట్ల నిధులను మంజూరు చేశారు. తెలంగాణలో మహా కుంభమేళగ ప్రసిద్ధి గాంచిన అతి పెద్ద గిరిజన జాతర రెండేళ్లకొకసారి మాఘ మాసంలో నాలుగు రోజుల పాటు జరుగుతుంది. ఈ జాతరకు రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి సైతం భక్తులు తండోపతండాలాగు తరలి వస్తారు. ప్రతి ఏడాది భక్తుల తాకిడి పెరుగుతూనే వుంది. ఇప్పటికే 58 లక్షలకు పైగా భక్తులు తల్లులను దర్శించుకున్నారు. ఈ ఏడాది సుమారు రెండు కోటి లక్షల మంది తల్లులను దర్శించుకొనున్నట్లు ప్రాథమిక అంచనా వేశారు. భక్తుల

మిగతా 3లో...

## ఇక రెండు సార్లు బోర్డు
# పరీక్షలు

### 2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలు
### టెన్త్, ఇంటర్ పరీక్షలపై కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్

**న్యూఢిల్లీ,(క్విక్ టుడే) :** పదో తరగతి, ఇంటర్ బోర్డు పరీక్షలకు విద్యార్థులు రెండుసార్లు హాజరయ్యేం దుకు అవకాశం ఇవ్వనున్నట్లు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రకటించారు. 2025- 26 విద్యా సంవత్సరం

మిగతా 3లో...

## రాజ్యసభకు
## నడ్డా, సోనియా
# ఎన్నిక

### పెద్దల సభలో అడుగు పెట్టనున్న సోనియా
### పలు రాష్ట్రాల్లో అభ్యర్థుల ఏకగ్రీవ ఎన్నికలు



రాజ్యసభఎ న్నికల్లో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా సోనియాగాంధీ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వివరాలు 3లో

## శివాజీ పోరాట పటిమను యువత ఆదర్శంగా తీసుకోవాలి



**గుండాల, క్విక్ టుడే :**
చత్రపతి శివాజీ పోరాట పటిమను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. రామారం గ్రామంలో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. చత్రపతి శివాజీ చిన్నతనంలోనే హిందూ మతం పట్ల మహిళలపై జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ తన ధైర్య సహసాన్ని చూపించారని గుర్తుచేశారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని, యువత చెడు అలవాట్లకు గురి కాకుండా వారి కలలను నెరవేర్చాలన్నారు, గ్రామాభివృద్ధి లో యువత కీలక పాత్ర పోషించాలన్నారు, ఎన్నికలప్పుడే గ్రామాల్లో రాజకీయాలు చేయాలని ఎలక్షన్ అయిన తర్వాత గ్రామాభివృద్ధి కోసం అందరు కలిసికట్టుగా నడవాలని అన్నారు. రామారం గ్రామాన్ని దత్తత తీసుకొని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాలు ఉన్న గ్రామాలలో దేశభక్తి పుష్కలంగా ఉంటుందని అన్నారు. గ్రామస్తుల ఐక్యతకు దోహదపడుతున్న ఈ విగ్రహం ఏర్పాటుచేసిన వీరసరపు యాదగిరి గౌడ్ ను గ్రామస్తులు అభినందించగా.. కార్య నిర్వాహకుడు యాదగిరి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర నాయకులు జనగాం ఉపేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ లింగాల భిక్షం, ఏలూరు రామ్ రెడ్డి ఆల్ట డైరెక్టర్ ఉమ్మడి దశరథ, గ్రామస్తులు మచ్చ నాగిరెడ్డి, లక్ష్మణ్ కార్యనిర్వాహకులు పాల్గొన్నారు.

## సేంద్రియ పంటలను ఎంచుకోవాలి

### రైతులకు శాస్త్రవేత్తల సూచన

**నిజామాబాద్,ఫిబ్రవరి20:** రైతులు అప్పుల నుంచి బయటపడేందుకు లాభసాటి, నాణ్యమైన పంటలు పండించాలని వ్యవసాయవేత్తలు సూచిస్తున్నాచారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సలహాలు పాటించి మంచి దిగుబడులు సాధించాలని రైతులకు సూచించారు. రసాయన ఎరువులు వాడకంతో రైతులు అనారోగ్యం బారిన పడుతున్నారని తెలిపారు. రైతులు ఒకే సమయంలో ఒకే రకమైన పంటలు పండించడంతో నష్టపోతున్నారని అన్నారు. మారుతున్న పరిస్థితుల్లో డిమాండ్ ఉన్న పంటలను కేవలం సేంద్రియ పద్ధతుల్లో పండించడం ద్వారా లాభాలు ఆర్జించాలన్నారు. అలాగే దీనిని అలవాటు చేసుకోవాలని అన్నారు. దుకాణాదారుల మోసపూరిత మాటలు నమ్మకూడదని, సారవంతమైన భూములను కాపాడుకోవాలని సూచించారు. అప్పుడే పంటలకు అంతర్జాతీయంగా కూడా డిమాండ్ ఉంటుందన్నారు. మార్కెట్‌లో డిమాండ్, అవసరాలకు అనుగుణంగా పంటలు సాగు చేయాలని చెప్పారు. జొన్న, మొక్కజొన్న వంటి సంప్రదాయ పంటలను పండించాలని సూచించారు. రైతులు పత్తిని సీసీఐ వారికి అమ్మకుండా ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్మడంతో నష్టపోతున్నారని తెలిపారు. జీవ వైవిధ్యాన్ని పెంపొందించాలని, అంతరిస్తున్న అటవీ సంపదను కాపాడుకోవాలని అన్నారు. 267 రకాల పురుగులు పంటలను నాశనం చేస్తున్నాయని, జిల్లాలో వంద ఏండ్లకు పైగా పత్తి పంట సాగు చేస్తున్నారని, నిపుణులు, అనుభవజ్ఞులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనల ప్రకారం వ్యవసాయం చేయాలని సూచించారు. దిగుబడి పెరుగుతున్న కొద్దీ ధరలు కూడా పెరుగుతున్నాయని, వ్యవసాయరంగంలో పురాతన పద్ధతులను పరిశీలించాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. వివిధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు వారి అనుభవాలను, సూచనలను అందించారు. పంట కాపాడుకొనే సమయంలో ఫెన్సింగ్‌కు విద్యుత్ అమర్చడంతో రైతులు మరణించడం, ఆ రైతు కుటుంబాలు అనాథలు అవుతున్నారని తెలిపారు.

## తెలంగాణకు రక్ష...

పేరిట మోసం చేశారని గుర్తు చేశారు. రైతులకు పంట బోనస్ ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో మన రైతుల సత్తా చూపిద్దామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదు, ఒక్క పోస్ట్ నింపలేదని అవన్నీ బీఆర్ఎస్ పాలనవేనని చెప్పారు. వాస్తవాలు బయట పెడితే, తిట్టడం మొదలు పెట్టారని విమర్శించారు. అబద్ధాలు తప్ప నిబద్ధత లేనిది కాంగ్రెస్ ప్రభుత్వమని వ్యాఖ్యానించారు.
పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ 80శాతం పనులు పూర్తి అయ్యాయని, కాలవలు తవ్వితే నీళ్ళు వస్తాయన్నారు. రాష్ట్రంలో నేటి వరకు 21 మంది ఆటో డ్రైవర్లు చనిపోయారని, నెలకు రూ. 10 వేలు వారికి ఇవ్వాలంటే ఇవ్వడం లేదన్నారు. మహబూబ్ నగర్ ఎంపి బీఆర్ఎస్ గెలవాలని, భవిష్యత్తు మనదేనని కార్యకర్తలకు మనోధైర్యం కల్పించారు.

### దశాబ్దాలుగా వారసత్వ రాజకీయాల్లో మగ్గిన కాశ్మీర్

అభివృద్ధి చెందిన జమ్మూకశ్మీర్ కూడా అని తెలిపారు. గత పదేళ్లలో ఈ ప్రాంతంలో కొత్తగా 50 డిగ్రీ కళాశాలలు ఏర్పాటయ్యాయని వెల్లడించారు. అప్పట్లో పాఠశాలలకు నిప్పంటించేవారని, ఇప్పుడు అలంకరిస్తున్నారని అన్నారు. బాలీవుడ్ నటి యామీ గౌతమ్ నటించిన ఆర్టికల్ 370 గురించి ప్రధాని మోదీ ప్రస్తావించారు. మంగళవారం జమ్మూ పర్యటనకు వెళ్లిన ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో సంభాషించారు. అలాగే మౌలానా ఆజాద్ స్టేడియంలో నిర్వహించిన సభలోనూ ప్రసంగించారు. ఆర్టికల్ 370పై ఈ వారంలో ఒక సినిమా విడుదల కానుందని విన్నాను. అది మంచి విషయం. ప్రజలు వాస్తవాలు తెలుసుకునేందుకు ఆ చిత్రం ఉపకరించనుంది. జమ్మూకశ్మీర్ అభివృద్ధికి ఆర్టికల్ 370 ప్రధానమైన అవరోధంగా ఉండేది. దానిని భాజపా తొలగించడంతో ఇప్పుడు ఈ ప్రాంతం సమతుల్యత దిశగా కదులుతోంది. దాని రద్దు తర్వాతే ఇక్కడి ప్రజలు రాజ్యాంగంలో పేర్కొన్న సామాజిక న్యాయాన్ని పొందుతున్నారని మోదీ అన్నారు. అలాగే వారసత్వ రాజకీయాలపైనా విమర్శలు చేశారు.

# పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

## – ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఆవుల సంపత్

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20 (క్విక్ టుడే) :**

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఆవుల సంపత్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏబీవీపీ నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా కన్వీనర్ ఆవుల సంపత్ మాట్లాడుతూ స్కాలర్‌షిప్స్ విద్యార్థుల భిక్ష కాదు.. అది విద్యార్థుల హక్కు అని, తెలంగాణ రాష్ట్రం లో స్కాలర్‌షిప్ , ఫీజు రీయింబర్స్‌మెంట్ లను ప్రభుత్వం విడుదల చెయ్యకుండా విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్న దన్నారు, అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రం లో విద్యార్థులకు స్కాలర్షిప్ ఇవ్వకపోవడం అంటే పేద విద్యార్థులను విద్యకు దూరం చేయడమేనని అన్నారు. రాష్ట్రంలో ఫీజ్ రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్లు రాక ప్రైవేట్ ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను జలగల్లాగ పీడిస్తూ, మానసిక క్షోభకు గురిచేయడం కారణంగా తెలంగాణ రాష్ట్రంలో నల్లగొండ నడిబొడ్డున, మిగతా జిల్లాల్లో విద్యార్థుల ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందన్నారు . ఈ ఆత్మహత్యలు అన్ని ప్రభుత్వాల హత్యలే అని స్పష్టం చేశారు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మా ప్రభుత్వం రాగానే మొట్టమొదటగా స్కాలర్షిప్లు %౦% ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలికినట్లు గుర్తుచేశారు. ఇప్పటికైనా తన మొద్దునిద్ర వీడి విద్యార్థులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులను చదువుకు దూరం కాకుండా చూడాలని కోరారు , స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయకపోతే రానున్న రోజులలో సెక్రటేరియట్, ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడించైనా, ప్రభుత్వ మెడలు వంచైనా విద్యార్థులకు న్యాయం చేసేంతవరకు ఏబీవీపీ పోరాడుతుంది అని హెచ్చరించారు , ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అల్లి సింధు, నగర కార్యదర్శి నాంపెల్లి మధు, నగర సంయుక్త కార్యదర్శి బండారు వేణు, జోనల్ ఇంచార్జీలు శివాజీ, శ్రీ నందిని , కార్యకర్తలు శంకర్, శివ, అనిత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# 24 న బీజేపీ ఎంపీల ఇండ్ల ముట్టడిని జయప్రదం చేయండి

## – ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20 (క్విక్ టుడే ) :**
చండీగఢ్ లో రైతులతో ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నాలుగు విడతలుగా చర్చలు జరిపినా సఫలం కాలేదని, అఖిల భారత రైతు– కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎమ్.ఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్ అన్నారు. నల్లగొండ పట్టణంలోని సిపిఐ (ఎమ్ –ఎల్ ) న్యూడెమోక్రసీ కార్యాలయం (శ్రామిక భవనం)లో జరిగిన ఏ.ఐ.కే.ఎం.ఎస్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం కోసం ఢిల్లీకి బయలుదేరిన రైతులను ఢిల్లీకి చేరుకోకుండా శివారు మార్గాలన్నింటిని మూసివేశారని అన్నారు. ఢిల్లీలోకి వెళుతున్న రైతులపై మోడీ ప్రభుత్వ పోలీసులు క్రూరంగా లాఠీచార్జి జరిపి భాష్పా వాయువు ను ప్రయోగించారని దుయ్యబట్టారు. రైతుల ప్రధాన డిమాండ్ రైతులకు మద్దతు ధర చట్టాన్ని అమలు చేయాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రుణ విమోచన చట్టాన్ని అమలు చేయాలని, విద్యుత్ ప్రైవేటికరణ బిల్లును ఉపసంహరించుకోవాలని పిలుపునిచ్చారు. గత పోరాటాలలో చనిపోయిన రైతుకుటుంబాలను ఆదుకోవాలని, వారికి నష్టపరిహారం అందించాలని, రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16న కూడా రైతాంగ సమస్యలు పరిష్కారం చేయాలని దేశవ్యాప్తంగా గ్రామీణ భారత్ బంద్ నిర్వహిస్తే పోలీసులు పాశవికంగా అడ్డుకోవడం దుర్మార్గం అన్నారు. వీటన్నిటిని నిరసిస్తూ మన వ్యవసాయాన్ని, రైతును, దేశాన్ని, ప్రజాస్వామిక రక్షణ కోసం ఈ నెల 24న బిజెపి ఎంపీల నియోజకవర్గం లో నిరసన ప్రదర్శనలో కాగడాల ప్రదర్శనలు చేయాలని ఎస్కేయం ఇచ్చిన పిలుపులో రైతులు, ప్రజాస్వామిక వాదులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం ( ఏఐకేఎంఎస్ ) జిల్లా అధ్యక్షులు జ్వాలా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి, జిల్లా ఉపాధ్యక్షులు బిరెడ్డి సత్తిరెడ్డి, పజూరు ఉపేంద్ర, బొమ్మిడి నగేష్, ఇందూరు సాగర్, బీ.వి చారి, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల యూనిట్ల గ్రౌండింగ్ ను వెంటనే పూర్తి చేయాలి

## నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20 (క్విక్ టుడే ) :**
బ్యాంకుల అనుసంధానంతో అమలు చేస్తున్న అన్ని పథకాల యూనిట్ల గ్రౌండింగ్ ను మార్చి నాటికి పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో నిర్వహించిన జిల్లా బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ లు ప్రతినెలా ప్రభుత్వ శాఖల సహకారంతో కనీసం ఒక ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహించాలని చెప్పారు. సామాజిక భద్రత పథకాల అమలలో ఇంకా పురోగతి తీసుకురావాలన్నారు. బ్యాంకుల అనుసంధానంతో అమలు చేసి అన్ని ప్రభుత్వ పథకాల యూనిట్లు మార్చినాటికి గ్రౌండింగ్ చేయాలని అన్నారు. ప్రాధాన్యత రంగం కింద విద్యా రుణాలను ఇంకా పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా 2024– 25 సంవత్సరాలకు సంబంధించి రూ. 12,835.58 కోట్లతో రూపొందించిన వనరుల ఆధారిత రుణ ప్రణాళికను విడుదల చేశారు. 2023 సంవత్సరం డిసెంబర్ త్రైమాసికానికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించినట్లు బ్యాంకర్లు తెలిపారు. ఆర్బీఐ ఏజీఎం గౌమతి , నాబార్డు డిడిఎం వినయ్ కుమార్, డీఆర్డీవో నాగిరెడ్డి, ఎల్డిఎం స్వామి, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, ఆయా శాఖల అధికారులు, బ్యాంకు కోఆర్డినేటర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు.





జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# గృహజ్యోతి పథకం.. ఆందోళనలో హైదరాబాదీలు..

## ఎందుకంటే..?



**హైదరాబాద్ :** ఆరు గ్యారెంటీల పేరుతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమల్లోకి తెచ్చిన ప్రభుత్వం.. ఇప్పుడు గృహజ్యోతి పథకం అమలు కోసం తీవ్ర కసరత్తు చేస్తోంది. ఈ పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే విద్యుత్ బిల్ కలెక్టర్లు.. బిల్ జనరేట్ చేసేందుకు వెళ్లిన సమయంలోనే.. ఓనర్లు, అద్దెకుండే వారి వివరాలతో పాటు ఎలక్ట్రిసిటీ బిల్ వంటి వివరాలను సేకరించాలని విద్యుత్ అధికారులు నిర్ణయించారు.కానీ హైదరాబాద్ నగరంలో చాలా చోట్ల బిల్ కలెక్టర్లు విద్యుత్ బిల్లులు ఇచ్చి వెళ్లిపోతున్నారు. ఉచిత విద్యుత్‌కు తాము అర్హులమని, వివరాలు తీసుకెళ్లండంటే.. తమ ఆఫీసులకు వచ్చి సమర్పించాలని సూచిస్తున్నారని ప్రజలు తెలిపారు. అపార్ట్‌మెంట్లలో అయితే సెక్యూరిటీకే బిల్లులు ఇచ్చి వెళ్తున్నట్లు తెలిసింది. ఇక బిల్ కలెక్టర్ల నిర్వాకం వల్ల.. ప్రజలు తమ సమీపంలో ఉన్న విద్యుత్ కార్యాలయాలకు భారీగా తరలివెళ్తున్నారు. తమ వివరాలను అధికారులకు సమర్పించేందుకు కార్యలయాల వద్ద బారులు తీరుతున్నారు.రాష్ట్రంలో 34 లక్షల కుటుంబాలు గృహజ్యోతి పథకానికి అర్హులుగా ఉన్నారు. అయితే ఈ పథకం నుంచి లబ్ధి పొందేందుకు ప్రతి కుటుంబం పాటించాల్సిన మార్గదర్శకాలను ప్రభుత్వం జారీ చేసింది. అర్హులైన వారు తమ తెల్ల రేషన్ కార్డులను ఆధార్ నంబర్‌తో లింక్ చేసి ఉంటేనే ఈ పథకం కింద లబ్ధి పొందే అవకాశం ఉంటుందని ప్రభుత్వం తెలిపింది. గృహ జ్యోతి పథకం అద్దెదారులతో సహా, ఒకే మీటరు ఉన్న కుటుంబాలకు మాత్రమే వర్తిస్తుంది. విద్యుత్ బిల్లు బకాయిలు ఉన్న వినియోగదారులు లేదా గత రెండు నెలలుగా విద్యుత్ బిల్లు చెల్లించని వినియోగదారులు ఈ పథకానికి అర్హులు కారని స్పష్టం చేసింది. ఇక 2022-23లో 2,181 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్‌ను వినియోగిస్తే వారు కూడా అర్హులు కారు. గృహ జ్యోతి పథకం కోసం ప్రజాపాలనలో 81.54 లక్షల కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నాయి. ఈ సంఖ్య ఇప్పుడు 90 లక్షలకు చేరుకునే అవకాశం ఉంది. ఈ ఏడాది మార్చి 1వ తేదీ నుంచి గృహజ్యోతి పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది.

# పది, ఇంటర్ బోర్డు పరీక్షలు ఇక ఏడాదికి రెండుస్లారు..!

## ప్రకటించిన కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్



**ఛత్తీస్‌గఢ్:**పదో తరగతి, ఇంటర్ బోర్డు పరీక్షలకు విద్యార్థులు రెండుసార్లు హాజరయ్యేందుకు అవకాశం ఇవ్వనున్నట్లు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రకటించారు. 2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్‌లో పీఎం శ్రీ (ప్రైమ్ మినిస్టర్ స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బోర్డు పరీక్షలపై కీలక వ్యాఖ్యలు చేశారు. 2020లో తీసుకొచ్చిన కొత్త జాతీయ విద్యా విధానంలో విద్యార్థులపై ఒత్తిడిని తగ్గించడం ఒకటని, ఈ క్రమంలో విద్యార్థులు రెండుసార్లు బోర్డు పరీక్షలకు హాజరయ్యే అవకాశం కల్పించాలని నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు.విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరం నుంచి రెండుసార్లు 10, ఇంటర్ విద్యార్థులు బోర్డు పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. గత ఏడాది ఆగస్టులో విద్యా మంత్రిత్వ శాఖ ప్రకటించిన కొత్త కరికులం ఫ్రేమ్‌వర్క్ ప్రకారం.. విద్యార్థులు మంచి పనితీరు కనబరిచేందుకు తగినంత సమయం ఇవ్వడానికి బోర్డు పరీక్షలు సంవత్సరానికి కనీసం రెండుసార్లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులపై ఒత్తిడి లేకుండా ఉంచడం, నాణ్యమైన విద్యతో వారిని సంపన్నం చేయడం, విద్యార్థులను సంస్కృతితో అనుసంధానం చేయడం, భవిష్యత్తు కోసం వారిని సిద్ధం చేయడం జాతీయ విద్యా విధానం ఉద్దేశమన్నారు.
ఇదిలా ఉండగా.. దేశవ్యాప్తంగా విద్యార్థులు తమ మాతృభాషలో చదుకునేందుకు అవకాశం కల్పించాలని నిర్ణయించిన కేంద్రం రాబోయే మూడేళ్లలో అన్ని తరగతుల పాఠ్య పుస్తకాలను ప్రాంతీయ భాషల్లో అందుబాటులో ఉంచాలని ఆదేశించింది. ఈ మేరకు ట్రాన్స్‌లేషన్ చేయాలని ఎన్‌సీ ఈఆర్‌టీ, యూజీసీ, ఏఐసీటీఈ, ఇగ్నో, జాతీయ సార్వత్రిక విద్యా పీఠం తోపాటు కేంద్రీయ విద్యాసంస్థలైన ఐఐటీలు, ఎన్ఐటీలు, సెంట్రల్ వర్సిటీలను విద్యాశాఖ ఆదేశించింది. మాతృభాషలో చదువుకోవడాన్ని ప్రోత్సహించాలని జాతీయ నూతన విద్యా విధానం-2020 సిఫారసు చేసిన విషయం తెలిసిందే. బీటెక్ కోర్సులనూ ప్రాంతీయ భాషల్లో బోధనకు ఏ దేశవ్యాప్తంగా అనుమతి ఇస్తుండగా.. మధ్యప్రదేశ్‌లో ఎంబీబీఎస్ కోర్సు హిందీ మాధ్యమంలో ఇప్పటికే ప్రారంభమైంది.పీఎంశ్రీ పథకంపై కేంద్ర మంత్రి మాట్లాడుతూ ఛత్తీస్‌గఢ్‌లోని 211 పాఠశాలలను హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో అప్‌గ్రేడ్ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఒక్కో దానికి రూ. 2కోట్లు వెచ్చించనున్నట్లు పేర్కొన్నారు. 2036 ఒలింపిక్ క్రీడలకు భారత్ ఆతిథ్యం ఇస్తుందని, నాలుగేళ్లలో జరిగే ఈ ఈవెంట్‌లో దేశానికి 10శాతం పతకాలు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన అథ్లెట్ల నుంచే రావాలని ఆకాంక్షించారు.

# భారత్‌లో ఈవీ కార్ల తయారీకి ఒక్కటైన జేఎస్‌డబ్ల్యూ..

## ఫోక్స్‌వ్యాగన్..?!




**న్యూఢిల్లీ :**దేశంలోని ప్రముఖ కార్పొరేట్ సంస్థ జేఎస్‌డబ్ల్యూ, జర్మనీ కార్ల తయారీ సంస్థ ఫోక్స్‌వ్యాగన్ జత కట్టాయని తెలుస్తున్నది. రెండు సంస్థలు కలిసి భారత్‌లో ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేయనున్నాయి. ఇందుకోసం జాయింట్ వెంచర్ కంపెనీ ఏర్పాటు చేస్తాయి. ఈ విషయమై జేఎస్‌డబ్ల్యూ ఇండియా, ఫోక్స్‌వ్యాగన్ సంస్థల మధ్య ఈ నెల ప్రారంభంలో చర్చలు జరుగుతాయని తెలుస్తున్నది. ఇటీవలే ఎలక్ట్రిక్ కార్లు, వాటిని నడపడంలో కీలకమైన బ్యాటరీల తయారీ యూనిట్ల ఏర్పాటు కోసం ఒడిశా ప్రభుత్వంతో జేఎస్‌డబ్ల్యూ భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నది. కటక్, పరదీప్‌ల్లో ఇంటిగ్రేటెడ్ ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేయడానికి జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ రూ.40 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నది.తన అనుబంధ కంపెనీ స్కోడా ఆటో ఫోక్స్‌వ్యాగన్ ఇండియాలో వాటాను విక్రయించే అంశాన్ని ఫోక్స్‌వ్యాగన్ పరిశీలిస్తున్నట్లు వార్తలొచ్చాయి. మరో ఆటోమొబైల్ కంపెనీతో కలిసి భారత్‌లో ఈవీ కార్లను తయారు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం. కానీ వదంతులపై స్పందించలేమని జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ అధికార ప్రతినిధి పేర్కొన్నారు. ఈ అంశంపై ఫోక్స్ వ్యాగన్ సైతం ఎటువంటి ప్రకటన చేయలేదు.ఈవీ కార్లను డెవలప్ చేసేందుకు జేఎస్‌డబ్ల్యూ గ్రూప్, ఎంజీ మోటార్ ఇండియా మధ్య గత డిసెంబర్‌లో అంగీకారం కుదిరినట్లు సమాచారం. జాయింట్ వెంచర్‌లో రెండు సంస్థల వాటా ఎంత అన్నది వెల్లడి కాలేదు. కానీ జేఎస్‌డబ్ల్యూ గ్రూప్‌కు 35 శాతం వాటా ఉంటుందని ఎంజీ మోటార్ ఇండియా, జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ తెలిపింది. ఈ జాయింట్ వెంచర్‌లో జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ సుమారు రూ.2,800 కోట్ల పెట్టుబడులు పెడుతుంది. అటుపై ఫైనాన్సియల్ ఇన్వెస్టర్లతో పెట్టుబడులు పెట్టించే అవకాశాలు ఉన్నాయి. ఈ జాయింట్ వెంచర్ విలువ రూ.8,000 కోట్లు ఉంటుందని తెలుస్తున్నది.

# నీటి పారుదల శాఖ మంత్రి

## నియోజకవర్గంలో రైతుల నిరసన



**సూర్యాపేట :** తెలంగాణలో సాగు, తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. తాగునీరు లేక తడిగొంతులు ఆరిపోతున్నాయి. కాంగ్రెస్ పాలనలో అటు అన్నదాతలు, ఇటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక వరి పంటకు నీళ్లు అందడం లేదని నీటి పారుదల శాఖ మంత్రి నియోజకవర్గంలో అన్న దాతలు నిరసనకు దిగారు. ఎండిపోతున్న వరి పొలాల్లో రైతులు నిలబడి తమ నిరసనను వ్యక్తం చేశారు.హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన ఉత్తమ్ కుమార్ రెడ్డి.. రాష్ట్ర కేబినెట్‌లో నీటి పారుదల శాఖ మంత్రిగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నియోజకవర్గ పరిధిలోని గరిడేపల్లి మండలంలోని కల్మలపల్లి గ్రామానికి చెందిన రైతులు ఆందోళనకు దిగారు. నాగార్జున సాగర్ ఎడమ కాలువ కింద ఆయకట్టు లో నీటి కొరత ఉందని రైతులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యాసంగి సీజన్‌కు క్రాప్ హాలిడే ప్రకటించడంతో తాము దిక్కుతోచని స్థితిలో ఉన్నామని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు.అయితే కొందరు రైతులు బోర్లపై ఆధారపడి వరిసాగు చేపట్టారు. కానీ బోర్లు కూడా ఎండిపోవడంతో.. వేలాది ఎకరాల్లో వరి పంట ఎండిపోయింది. కనీసం సాగర్ లెఫ్ట్ కెనాల్ నుంచైనా నీరు విడుదల చేస్తే పంటలు బతికే అవకాశం ఉందన్నారు. ఈ క్రమంలో మిర్యాలగూడ, నాగార్జున సాగర్, హుజూర్‌నగర్, కోదాడ అసెంబ్లీ సెగ్మెంట్లలోని పంటలను కాపాడేందుకు సాగర్ ఎడమ కాల్వకు తక్షణమే నీటిని విడుదల చేయాలని రైతులు ప్రభుత్వాన్ని, నీటిపారుదల శాఖ మంత్రిని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రైతు ఆత్మహత్యలు తప్పవని, నీటి పారుదల శాఖ మంత్రి చొరవ తీసుకుని సాగర్ ఎడమ కాల్వకు నీటి విడుదలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఒప్పించాలని కోరారు.

## రిక్షాపైకి దూసుకెళ్లిన బస్సు.. బస్సులోని 8 మందికి తీవ్ర గాయాలు



**గుజరాత్ :**రిక్షాపైకి బస్సు దూసుకెళ్తే బస్సులోని 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వినడానికి విచిత్రంగా ఉన్నా.. వాస్తవంగా ఇది జరిగింది. ఓ రిక్షావాలా ఇనుప చువ్వల లోడ్ తీసుకుని రోడ్డుపై వెళ్తున్నాడు. వెనుక నుంచి వేగంగా వచ్చిన బస్సు రిక్షాపైకి దూసుకెళ్లింది. దాంతో రిక్షాపై ఉన్న ఇనుప చువ్వలు బస్సు కిటికిల్లోంచి లోనికి దూసుకెళ్లి ప్రయాణికులకు గుచ్చుకున్నాయి.ఈ ఘటనలో బస్సులోని 8 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. మరికొందరు స్వల్పంగా గాయపడ్డారు. అయితే రిక్షా కార్మికుడు మాత్రం స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకుని తీవ్రంగా గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. గుజరాత్ రాష్ట్రం బనస్కాంత జిల్లా, దిసా తాలూకాలోని బనాస్‌పూల్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

## ఏఐ నియంత్రణ వ్యవస్థపై కసరత్తు వేగవంతం.. త్వరలో ముసాయిదా విడుదల

### : ఐటీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్



**హైదరాబాద్ :** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) నియంత్రణకు దీటైన వ్యవస్థపై ప్రభుత్వం కసరత్తు సాగిస్తోందని, ఈ ఏడాది జూన్, జులై నాటికి ఇది సిద్ధమవుతుందని ఐటీ, ఎలక్ట్రానిక్స్ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ వెల్లడించారు. ఆర్థిక వృద్ధి లక్ష్యాలను అధిగమించేందుకు ప్రభుత్వం ఏఐ సేవలను వినియోగించుకోవాలని ప్రణాళికలు రూపొందిస్తోందని మంత్రి తెలిపారు.ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, రైతు ఉత్పతుల మెరుగుదల వంటి రంగాల్లో ఏఐ ప్రభావం అధికంగా ఉంటుందని మంత్రి ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.
ఏఐ నియంత్రణపై ప్రభుత్వం గత కొంతకాలంగా కసరత్తు సాగిస్తోంది. ఏఐ రెగ్యులేషన్ వ్యవస్థ ముసాయిదాను విడుదల చేయా లని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నా ముసాయిదా విడుదలలో జాప్యం చోటుచేసు కుం టోంది.కేంద్ర మంత్రి సైతం పలు సందర్భాల్లో ఏఐ నియంత్రణ, దాని ప్రాధాన్యతల గురించి వివరించారు. ఇక ముంబై టెక్ వీక్‌లో మంత్రి మాట్లాడుతూ ఏఐ సత్తా, సామర్థ్యం గురించి వివరాలు వెల్లడవుతున్నా దీని ద్వారా తలెత్తే ముప్పు, హాని గురించి కూడా హాట్ డిబేట్ సాగుతోందని అన్నారు.

## ప్రేమ వివాహం చేసుకుందని సోదరిపై కత్తితో దాడి చేసిన అన్న



**నాగర్‌కర్నూల్ :** ఆమె ప్రేమ పెళ్లి చేసుకోవడమే నేరమైంది. ప్రేమ పెళ్లి చేసు కున్న చెల్లి పట్ల అన్న క్రూరంగా ప్రవర్తించాడు. ఆమెపై కత్తితో విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఈ ఘటన అచ్చం పేట మండలం గుంపన్‌పల్లిలో చోటు చేసు కుంది.అచ్చంపేట మండలం గుంపన్‌పల్లికి చెందిన అఖిల ఓ యువకుడిని ప్రేమించింది. వారం రోజుల క్రితమే ప్రేమించిన యువకుడిని పెళ్లాడింది. చెల్లి ప్రేమ వివాహం చేసుకోవడంతో అన్న అఖిల్ రగిలిపోయాడు. మంగళవారం ఉదయం అఖిలపై అఖిల్ కత్తితో దాడి చేసి గాయపరిచాడు. బాధితురాలి పరి స్థితి విషమంగా ఉండటంతో చికిత్స నిమిత్తం అచ్చంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అఖిలకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## టీటీడీ ట్రస్టులకు రూ.43 లక్షల విరాళం



**తిరుమల :** బెంగళూరుకు చెందిన యాక్సిస్ హెల్త్ కేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వ్యవస్థాపకుడు వర్ధమాన్ జైన్ టీటీడీ లోని పలు ట్రస్టులకు 43 లక్షలు విరాళంగా అందించారు. తిరుమల శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఈ మేరకు విరాళం డీడీలను టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డికి దాత శనివారం అందజేశారు. ఇందులో ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ. 33. 33 లక్షలు, ఎస్వీబీసీ ట్రస్టుకు రూ. 10.11 లక్షలు అందించారు.భక్తిభావాన్ని పంచిన విష్ణుసహస్రనామ స్తోత్ర అఖండ పారాయణంభీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా తిరుమల నాదనీరాజనం వేదికపై మంగళవారం టీటీడీ చేపట్టిన విష్ణుసహస్రనామ స్తోత్ర అఖండ పారాయణం భక్తిభావాన్ని పంచింది. పలువురు భక్తులు నేరుగా పాల్గొనగా, వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేసింది. ఈ సందర్భంగా తిరుమల వేద విజ్ఞాన పీఠం ఆచార్యులు కోగంటి రామానుజాచార్యులు, మారుతి, అనంతగోపాలకృష్ణ అఖండ పారాయణం చేశారు. విష్ణు సహస్రనామ స్తోత్రం 108 శ్లోకాలను మూడు సార్లు పారాయణం చేశారు.

## రేపే టీఎస్ ఎప్‌సెట్-2024 నోటిఫికేషన్ విడుదల




**హైదరాబాద్ :** ఈ నెల 21వ తేదీన టీఎస్ ఎప్‌సెట్-2024 నోటి ఫికేషన్‌ను విడుదల చేయనున్నట్లు జేఎన్టీయూ హైదరాబాద్ ప్రకటించింది. ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం టీఎస్ ఎస్‌సెట్‌ను జేఎన్టీయూ నిర్వహిస్తోంది. బుధవారం నోటిఫికేషన్‌ను విడుదల చేసి, 26వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఏప్రిల్ 6వ తేదీ వరకు దరఖాస్తులను సమర్పించేందుకు అవకాశం కల్పించారు. రిజిస్ట్రేషన్ సమయంలోనే ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు తమ వివరాలను సమర్పించాల్సి ఉంటుంది.ఏప్రిల్ 8 నుంచి 12వ తేదీ మధ్యలో విద్యార్థులు తమ దరఖాస్తులను ఎడిట్ చేసుకోవచ్చు. రూ. 250 ఆలస్య రుసుంతో ఏప్రిల్ 9వ తేదీ వరకు, రూ. 500 ఆలస్యం రుసుంతో ఏప్రిల్ 14వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. రూ. 2500 ఆలస్య రుసుంతో ఏప్రిల్ 19 వరకు, రూ. 5000 ఆలస్య రుసుంతో మే 4వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.మే 1వ తేదీ నుంచి దరఖాస్తుదారులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
మే 9, 10వ తేదీల్లో ఇంజినీరింగ్ కోర్సులకు, మే 11, 12 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులకు ప్రవేశ పరీక్షలను నిర్వహించనున్నారు. ఈ ప్రవేశ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్నారు.ఈ ఏడాది ఫస్టియర్, సెకండియర్‌కు సంబంధించిన 100 శాతం సిలబస్‌తో టీఎస్ ఎప్‌సెట్‌ను కండక్ట్ చేయనున్నారు. ప్రవేశ పరీక్ష ఇంగ్లీష్ తెలుగు, ఇంగ్లీష్ ఉర్దూ భాషల్లో ఉండనుంది. తెలుగు లేదా ఉర్దూ వెర్షన్‌లోని ప్రశ్నల్లో తేడాలుంటే ఇంగ్లీష్ వెర్షన్‌నే ఫైనల్‌గా తీసుకుంటారు. ఇతర వివరాల కోసం 7416923578, 7416908215 హెల్ప్ లైన్ నంబర్లకు కాల్ చేయొచ్చు.

## 26న వన్‌ప్లస్ వాచ్ 2 లాంచ్..

### న్యూ స్మార్ట్‌వాచ్ హాట్ ఫీచర్లివే..!




**హైదరాబాద్ :** మార్కెట్‌లో నూతన వాచ్‌ను లాంఛ్ చేసేందుకు వన్‌ప్లస్ కసరత్తు సాగిస్తోంది. వన్‌ప్లస్ వాచ్ 2 అధికారిక టీజర్‌లో వాచ్ డిజైనను వెల్లడిస్తూ ఇట్స్ అబౌట్ టైమ్ అని రాయడం మినహా లాంఛ్‌కు సంబంధించి ఎలాంటి వివరాలు వెల్లడించలేదు.అయితే వన్‌ప్లస్ వాచ్ 2 స్పెయిన్‌లోని బార్సిలోనా వేదికగా జరిగే మొబైల్ వరల్డ్ కాంగ్రెస్ 2024 సందర్భంగా లాంఛ్ కానుందని సమాచారం. ఫిబ్రవరి 26న వన్‌ప్లస్ వాచ్ 2 లాంఛ్ అవుతుందని టెక్ నిపుణులు మ్యాక్స్ జంబర్ వెల్లడించారు. తొలుత ఉత్తర అమెరికా, యూరప్, ఇండియాలో వన్‌ప్లస్ వాచ్ 2 అందుబాటులో ఉంటుందని చెబుతున్నారు.లీక్డ్ ఇమేజ్‌ల్లో వన్‌ప్లస్ వాచ్ 2 రౌండ్ డయల్ కలిగిఉంది. ఈ స్మార్ట్‌వాచ్ స్క్రీన్ విషయానికి వస్తే 1.43 ఇంచ్ అమోల్డ్ డిస్‌ప్లేతో ఈ హాట్ డివైజ్ ఆకట్టుకుంటుందని అంచనా. వన్‌ప్లస్ వాచ్ 2 స్లీక్ ఫినిష్ కలిగిఉంటుందని లీక్డ్ ఇమేజ్‌ల ద్వారా వెల్లడైంది. స్ట్రాప్ మెటీరియల్ యాపిల్ వాచ్‌లను గుర్తుకుతెచ్చేలా ఉంది. వాచ్ 2 బ్లాక్, లైట్ గ్రే కలర్ ఆప్షన్స్‌లో కస్టమర్లకు అందుబాటులో ఉంటాయి. ఈ వాచ్ కస్టమ్ ఆర్టీఓఎస్ లేదా వియర్‌ఓఎస్‌పై రన్ అవుతుందా అనే ఉత్కంఠ నెలకొంది.

### పోలండ్ గ్రాండ్‌మాస్టర్‌కు చుక్కలు చూపిన 8 ఏండ్ల బుడ్డోడు..

## క్లాసికల్ చెస్‌లో కొత్త చరిత్ర



**సింగపూర్:**భారత సంతతికి చెందిన 8 ఏండ్ల భారతీయ సంతతి బాలుడు.. పోలండ్ గ్రాండ్ మాస్టర్, 37 ఏండ్ల జసెక్ స్టొపాకు చుక్కలు చూపించాడు. స్విట్జర్లాండ్ వేదికగా జరుగుతున్న బర్గ్‌డోర్ఫర్ స్టాడ్‌థాస్ ఓపెన్‌లో సింగపూర్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న భారత సంతతికి చెందిన అశ్వథ్ కౌశిక్.. తనకంటే వయసులో సుమారు ఐదు రెట్లు పెద్ద అయిన జసెక్‌ను మట్టికరిపించాడు. ప్రపంచ క్లాసిక్ చెస్ విభాగంలో ఇది ఒక రికార్డు. అశ్వత్ వయసు 8 ఏండ్ల ఆరు నెలల 11 రోజులు.గతంలో ఈ రికార్డు సెర్బియాకు చెందిన లియోనిడ్ ఇవానోవిక్ పేరిట ఉండేది. ఈ ఏడాది ఇదే నెల (ఫిబ్రవరి)లో 12వ తేదీన 8 ఏండ్ల 11 నెలల ఇవానోవిక్.. బల్గేరియాకు చెందిన 60 ఏండ్ల గ్రాండ్‌మాస్టర్ మిల్కో పొప్‌చెవ్‌ను బెల్గ్రేడ్ ఓపెన్‌లో ఓడించడమే ఇంతవరకు రికార్డు. తాజాగా అశ్వథ్.. ఈ రికార్డును అధిగమించి అత్యంత పిన్న వయసులో గ్రాండ్‌మాస్టర్‌ను ఓడించిన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు.

## నిరసనలో ట్రాక్టర్ ట్రాలీలు ఎందుకు..?

## హైకోర్టు మందలింపు..!




**న్యూఢిల్లీ :** రైతుల ఢిల్లీ చలో నిరసన కార్యక్రమంపై పంజాబ్-హర్యానా హైకోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా నిరసనకారులను హైకోర్టు మందలించింది. నిరసనలో ట్రాక్టర్ ట్రాలీలను ఎందుకు ఉపయోగిస్తున్నారని ప్రశ్నించింది. రైతులు శాంతియుతంగా నిరసన తెలియ జేయాలనుకుంటే ఇతర మార్గాలను ఎంచు కోవాలని సూచించింది. అదే సమయంలో రైతులను గుమిగూడేందుకు ఎందుకు అనుమతిస్తున్నారని పంజాబ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.ౖతు సం ఘాలతో కేంద్రం జరిపిన చర్చలకు సంబంధించిన ఫలితం, స్టేటస్ రిపోర్టును తదుపరి విచా రణ సమయంలో సమర్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. కేంద్ర మం త్రులు, రైతు సంఘాల ప్రతినిధుల మధ్య గురువారం మరోసారి సమావేశం ఏర్పాటు చేసినట్లు అదనపు సొలిసిటర్ జనరల్ సత్యపాల్ జైన్ హైకో ర్టుకు తెలిపారు. కేసు విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ప్రతివాదులందరూ స్టేటస్ రిపోర్ట్‌తో హాజరుకావాలని ఆదేశించింది.

### చెల్లవన్న ఓట్లను ఆప్ ఖాతాలో వేసి మళ్లీ లెక్కించండి

## : సుప్రీంకోర్టు ఆదేశం



**చండీగఢ్ :**చండీగఢ్ మేయర్ ఎన్నిక విషయంలో నెలకొన్న వివాదంపై మంగళవారం సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. రిటర్నింగ్ అధికారి అనిల్ మాషి మార్కు గీసి చెల్లనివిగా ప్రకటించిన ఓట్లను ఆమ్ ఆద్మీ పార్టీ ఖాతాలో వేసి ఓట్లను మళ్లీ లెక్కించాలని చండీగఢ్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించింది. చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వం లోని ధర్మాసనం మంగళవారం ఈ వివాదంపై విచారణ జరిపింది.ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ చంద్రచూడ్.. రిటర్నింగ్ అధికారి అనిల్ మాషి చెల్లనివిగా ప్రకటించిన 8 ఓట్లను పరిశీలి ంచారు. ఆ 8 ఓట్లు ఆప్ అభ్యర్థి కుల్దీప్ కుమార్‌కు పడినట్లు గుర్తించారు. అనంతరం అనిల్ మాషిపై సీరియస్ అయ్యారు. బ్యాలెట్ పేపర్‌పై మార్క్ గీసే అధికారం మీకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. ఆప్ అభ్యర్థి తరపున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది అభిషేక్ సిం ఘ్వి కూడా అనిల్ మాషి తీరును తప్పుపట్టారు. అతను చేసింది తీవ్రమైన నేరమని వ్యాఖ్యా ్యనించారు.కాగా, గత నెల 30 చండీగఢ్ మేయర్ పదవికి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలకు రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన అనిల్ మాషి పక్షపాత వైఖరితో బీజేపీకి అనుకూలంగా వ్యవహరించారు. బీజేపీకి తక్కువ ఓట్లు రావడంతో ఆప్ అభ్యర్థి కుల్దీప్ కుమార్‌కు పడిన 8 ఓట్లపై మార్కు గీసి వాటిని చెల్లనివిగా ప్రకటించారు. మిగిలిన ఓట్లను లెక్కించి బీజేపీ అభ్యర్థి గెలిచినట్లు ప్రకటన చేశారు. దాంతో బీజేపీ అభ్యర్థి మేయర్‌గా ప్రమాణస్వీకారం చేశారు. దీనిపై ఆప్ అభ్యర్థి కోర్టుకు వెళ్లడంతో.. విచారణ జరిపిన న్యాయస్థానం తాజా తీర్పు వెల్లడించింది.

### పెద్దపల్లి జిల్లాలో తాగునీటి కష్టాలు..

### ఆత్మహత్య చేసుకుంటానని వాటర్ ట్యాంక్ ఎక్కిన యువకుడు



**పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం లంబాడీ తండా(బి) తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. మిషన్ భగీరథ నీళ్లు రాక జనం ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి కోసం అజ్మీరా రవి అనే యువకుడు ఆందోళనకు దిగాడు. వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలి పాడు. తాగునీటి సమస్య పరిష్కరించకపోతే ఆత్మహత్య చేసుకుంటానని రవి బెదిరించాడు. తగిన చర్యలు తీసుకుంటామని పోలీసులు, గ్రామ కార్యదర్శి హామీ ఇవ్వడంతో రవి వాటర్ ట్యాంక్ నుంచి కిందకు దిగాడు.కాంగ్రెస్ పాలనలో తాగునీటి కోసం అరిగోస పడుతున్నామని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో తాగునీటికి ఎలాంటి ఇబ్బంది రాలేదని స్థానికులు వాపోయారు. మిషన్ భగీరథ నీళ్లు కొన్ని రోజుల నుంచి రావడం లేదని రవి తెలిపాడు.

# రికార్డుస్థాయికి నిఫ్టీ..

# వరుసగా ఐదోరోజూ లాభాలు

**ముంబై :** స్టాక్ మార్కెట్లు వరుసగా ఐదోరోజూ లాభాల్లో ముగిశాయి. ఆర్థిక సేవలు, ఎఫ్ఎంసీజీ రంగ షేర్లకు లభించిన మద్దతుకు తోడు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలు మార్కెట్లకు మరింత కిక్కునిచ్చాయి. బెంచ్‌మార్క్ ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ మరో 281 పాయింట్లు అధికమవగా, జాతీయ సూచీ నిఫ్టీ చారిత్రక గరిష్ఠ స్థాయికి ఎగబాకింది.మార్కెట్ ముగిసే సమయానికి 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 281.52 పాయింట్లు ఎగబాకి 72,708.16 పాయింట్లకు చేరుకున్నది. ఒక దశలో 72,881.93 పాయింట్లను తాకింది. చివరకు ఈ భారీ లాభాలను నిలు పుకోలేకపోయింది. 30 సూచీల్లో 17 సూచీలు లాభపడగా, 13 షేర్లు నష్టపోయాయి. ఎన్ఎస్ఈ నిఫ్టీ మరో శిఖరాగ్రానికి చేరుకున్నది. 81.55 పాయింట్లు అధికమై 22,122.25 పాయింట్లకు చేరుకున్నది. ఈ స్థాయిలో ముగియడం ఇదే తొలిసారి. ఇంట్రాడేలో 22,186 పాయింట్ల గరిష్ఠ స్థాయిని తాకింది. ఫార్మా, బ్యాంకింగ్, చమురు రంగ షేర్లకు లభించిన మద్దతుతో నిఫ్టీ ఆల్‌టైం హైకి చేరుకున్నది.బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసీఐసీఐ




బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్‌లు రెండు శాతానికి పైగా ఎగబాకాయి.బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా, ఐటీసీ, నెస్లె, మారుతి, టైటాన్, రిలయన్స్, మహీంద్రా, ఎస్బీఐ, పవర్‌గ్రిడ్, హెచ్‌యూఎల్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, ఎన్‌టీపీసీలు ఆకట్టుకున్నాయి.కానీ, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఇన్ఫోసిస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కొటక్ బ్యాంక్, టాటా స్టీల్, ఏషియన్ పెయింట్స్, యాక్సిస్ బ్యాంక్, టాటా మోటర్స్, టీసీఎస్, విప్రో, ఎల్అండ్‌టీ షేర్లు నష్టపో యాయి.బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్, లార్జ్‌క్యాప్‌లు ఒక్క శాతం లాభపడ్డాయి.రంగాలవారీగా చూస్తే టెలికం 1.52 శా తం, యుటిలిటీ 1.29 శాతం, కన్స్యూమర్ డ్యూరబుల్ 1.76 శాతం, సేవలు 1.22 శాతం, ఎఫ్ఎంసీజీ రంగ షేర్లు లాభాల్లో ముగిశాయి.పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ కంటే టాటా గ్రూపు మార్కెట్ విలువ అత్యధికంగా నమోదైంది. గ్రూపు కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ 365 బిలియన్ డాలర్లు కాగా, పాకిస్తాన్ జీడీపీ 341 బిలియన్ డాలర్లుగా ఉన్నది.2 లక్షల కోట్ల పెరిగిన సంపదస్టాక్ మార్కెట్ల వరుస ర్యాలీతో మదుపరుల సంపద కూడా అంతకంతకు పెరుగుతున్నది. సోమవారం మదుపరుల సంపద మరో రూ.2,19,581.56 కోట్లు మేర పెరిగింది. దీంతో బీఎస్ఈలో లిట్కస్టైన కంపెనీల మారెట్ క్యాపిటలైజేషన్ విలువ రికార్డు స్థాయి రూ.391.69 లక్షల కోట్లు లేదా 4.72 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది. రికార్డు స్థాయికి చేరుకున్న మార్కెట్ క్యాప్ భవిష్యత్తులో మరింత పెరిగే అవకాశం ఉన్నదని దలాల్ స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి.

# లగ్జరీ బ్రాండ్లలో మలబార్ గోల్డ్..

## ప్రపంచంలోని టాప్-100 సంస్థల్లో భారత్ నుంచి ఆరింటికి చోటు

**ముంబై :** ప్రపంచంలోని టాప్-100 లగ్జరీ బ్రాండ్లలో భారత్‌కు చెందిన ప్రముఖ ఆభరణాల తయారీ, వ్యాపార సంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌కు 19వ స్థానం దక్కింది. దేశీయ లగ్జరీ గూడ్స్ మేకర్లలో అగ్రస్థానంలో ఉన్నది. గత ఏడాదికిగాను సోమవారం విడుదలైన డెలాయిట్ గ్లోబల్ లగ్జరీ గూడ్స్ తయారీదారుల జాబితాలో దేశంలోని 6 కంపెనీలకు చోటు లభించింది. వీటిలో మలబార్ గోల్డ్‌తోపాటు టైటాన్, కల్యాణ్ జ్యుయెల్లర్స్, జోయాలుక్కాస్, సెంకో గోల్డ్ అండ్ డైమం డ్స్, తంగమయిల్ జ్యుయెల్లరీ ఉన్నాయి. ఇందులో 5 నగల వ్యాపార సంస్థలే కావడం విశేషం. ఫ్యాషన్ యాక్సరీ తయారీదారుగా టైటాన్ ఉన్నది. కాగా, టాటా గ్రూప్‌నకు చెందిన టైటాన్‌కు 24వ ర్యాంకు వచ్చింది. కల్యాణ్ జ్యుయెల్లర్స్‌కు 46వ స్థానం, జోయాలుక్కాస్‌కు 47వ స్థానం దక్కాయి. అలాగే 78వ స్థానంలో సెంకో గోల్డ్ అండ్ డైమండ్స్ ఉండగా, 98వ ర్యాం కులో తంగమయిల్ జ్యుయెల్లరీ నిలిచింది.ఇదే తొలిసారి..ఈ జాబితాలో మలబార్ గోల్డ్‌కు స్థానం దక్కడం ఇదే తొలిసారి. 2023లో ఈ కంపెనీ టర్నోవర్ 4 బిలియన్ డాలర్లకుపైగా ఉన్నది. డాలర్‌తో పోల్చితే ప్రస్తుత రూపాయి మారకం విలువ ప్రకారం ఇది దాదాపు రూ.34,000 కోట్లు. ఇక టైటాన్ టర్నోవర్ 3.67 బిలియన్ డాలర్లు. సుమారు రూ.30,000 కోట్లు. కాగా, భారత్‌లో లగ్జరీ గూడ్స్ మార్కెట్ క్రమేణా విస్తరిస్తూపోతున్నట్టు తాజా డెలాయిట్ రిపోర్టు తెలియజేసింది. అంతర్జాతీయ స్థాయిలో భారతీయ కంపెనీలు మున్ముందు మరింత ప్రభావం చూపగలవని అభిప్రాయపడింది.జాబితాలో ఫ్రాన్స్‌కు చెందిన బహుళజాతి సంస్థ ఎల్‌వీఎంహెచ్‌దే అగ్రస్థానం. అమెరికాకు చెందిన పీవీహెచ్ కార్ప్ రెండో స్థానంలో, స్విట్జర్లాండ్‌కు చెందిన రిచేమోంట్ కంపెనీ మూడో స్థానంలో ఉన్నది.2023లో ఈ టాప్-100 లగ్జరీ గూడ్స్ అమ్మకందారుల టర్నోవర్ 347 బిలియన్ డాలర్లుగా ఉన్నది.




2022తో పోల్చితే 13.4 శాతం అధికం.మొత్తం 100 సంస్థల టర్నోవర్ విలువలో ఎల్‌వీఎంహెచ్‌దే 31 శాతం.ప్రపంచ లగ్జరీ గూడ్స్ మార్కెట్‌లో 63 శాతం వాటా టాప్-10 సంస్థలదే. 2022తో చూస్తే 2023లో ఈ కంపెనీల అమ్మకాలు 23 శాతం పెరిగాయి.ఈ టాప్-100 కంపెనీల మొత్తం లాభాల్లో తొలి 10 సంస్థలదే 76.4 శాతంగా ఉన్నది.

# 30ల్లో వచ్చే ముప్పులు తగ్గించుకోవడం ఎలా ?

# ఈ ఐదింటిని అస్సలు మిస్ కావొద్దు!

**హైదరాబాద్ :** ఎందుకంటే 30ఏళ్లు వచ్చాక మనిషి శరీరంలో చాలా రకాల మార్పులు వస్తుంటాయి. అవి ఆరోగ్యంపై బాగా ప్రభావం చూపిస్తాయి. కాబట్టి ముప్పైల్లోకి వచ్చాక మనం ఏం తిం టున్నాం.. ఏం తినట్లేదు అన్న విషయాలను గమనించుకు ంటూ ఉండాలి.ముప్పైల్లోకి వచ్చిన తర్వాత శరీరానికి తప్పక అవసరమైన న్యూట్రియంట్లు కొన్ని ఉన్నాయి. ఆ న్యూట్రి యం ట్లు ఏంటో .. వాటిని కలిగి ఉండే ఆహార పదార్థాలేంటో త్వర గా తెలుసుకుందాం పదండి..1. ఐరన్ ముప్పైల్లోకి వచ్చాక శరీరంలో ఐరన్ శాతం తగ్గుతుంటుంది. మీ ఆరోగ్యం బాగుం డాలంటే తగ్గుతున్న ఐరన్ ను మీరు తిరిగి పెంపొం దించుకోవడం చాలా అవసరం. ఐరన్ లోపంతో పలు రకాల అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది. శరీరానికి ఐరన్ అందా లంటే పాలకూర, బ్రకోలిలతో పాటు నట్స్, విత్తనాలను మీ ఆహార పదార్థాల్లో తప్పక ఉండేలా చూసుకోవాలి.2. విట మిన్-డీవిటమిన్-డీ అనేది ఎముకలు దృఢంగా ఉండేందుకు అవసరసమైన న్యూట్రియంట్. శారీరక దృఢత్వంతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు,



హార్మోన్ల సమతు ల్యతను కాపాడేందుకు విటమిన్-డీ శరీరానికి బాగా తోడ్ప డుతుంది. ఇందుకోసం సాల్మన్, సారిడైన్ లాంటి చేపలతో పా టు పుట్టగొడుగులు, పాలు లాంటివి కూడా శరీరానికి సహ జంగా విటమిన్-డిని అందిస్తాయి. 3. ఒమెగా-3 ఫ్యాటీ యాసి డ్స్ఈ మధ్య కాలంలో యుక్త వయసులోనే గుండె, బ్రెయిన్ సమస్యలతో ఇబ్బందులు అధికమవుతున్నాయి. గుండె, బ్రెయిన్ ఫంక్షనింగ్ బాగా ఉండేందుకు ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్ కలిగి ఉండే ఆహార పదార్థాలు ప్రతిరోజూ మీ ఆహారంలో ఉండేలా చూసుకొండి. అన్ని రకాల చేపలతో పాటు వాల్నట్స్, అవిసె గింజలు, చియా విత్తనాలను తప్పక తినండి.4. కాల్షియంవయసు పెరిగేకొద్దీ ఎముకల్లో సాంద్రత తగ్గిపోతుంది. దీనిపై అజాగ్రత్తగా ఉంటే చిన్న వయసులోనే కీళ్ల నొప్పులు లాంటి సమస్యలు వస్తాయి. కాబట్టి ఎముకల్లో సాంద్రత పెంచే కాల్షియంను మీరు తప్పక తీసుకోవాల్సి ఉంటుంది. కాల్షియం కండరాళ్ల కదలికలను మెరుగు పరచడంతో పాటు నరాల పనితీరును పెంచుతాయి. పాలు, వెన్న, యోగర్ట్ లాంటి పదార్థాలను మీ రోజూవారీ ఆహార పదార్థాల్లో చేర్చుకోవడం మర్చిపోకండి.5. ఫొలేట రక్తకణాలు మెరుగ్గా పనిచేస్తేనే శరీరంలోని అన్ని భాగాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఎర్ర రక్త కణాలు ఆరోగ్యంగా ఉండటానికి శరీరానికి ఫొలేట్ తప్పనిసరి. ముఖ్యంగా గర్భిణీలకు దీని అవసరం బాగా ఉం టుంది. శనగలు, నట్స్, బ్రోకలీ లాంటి వాటిలో ఫొలేట్ పుష్కలంగా ఉంటుంది.

# విపక్ష కూటమి పార్టీలతో సీట్ల సర్దుబాటుపై

# కీలక దశకు చేరిన చర్చలు

**న్యూఢిల్లీ :** విపక్ష ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలు టీఎంసీ, ఆప్‌లతో కాంగ్రెస్ సీట్ల సర్దుబాటు చర్చల్లో ప్రతిష్టంభన నెలకొన్న నేపథ్యంలో ఈ అంశంపై కాంగ్రెస్ నేత కేసీ వేణు గోపాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. విపక్ష కూటమి భాగస్వామ్య పక్షాలతో కాంగ్రెస్ పార్టీ సీట్ల సర్దుబాటు విషయంలో సంప్ర దింపులు సాగుతున్నాయని, త్వరలోనే పరిష్కారం లభిస్తుందని చర్చలు తుది దశకు చేరుకున్నాయని అన్నారు.ఏ పార్టీ ఎన్ని సీట్లలో పోటీ చేస్తుందనే వివరాలు ఏ




క్షణమైనా ఖరారవుతాయని కాంగ్రెస్ సంస్థాగత ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ వెల్లడించారు. పార్టీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే సంప్రదింపుల కోసం జాతీయ అలయన్స్ కమిటీని ఏర్పాటు చేశా రని, ఆ కమిటీ తన విధులను నిర్వర్తిస్తోందని చెప్పారు. చర్చ లు జరుగుతున్నాయని పరిష్కారం దిశగా చర్చలు తుది దశకు చేరాయని చెప్పారు.మరోవైపు బెంగాల్‌లో రానున్న లోక్ సభ ఎన్నికల్లో ఒంటరిగా బరిలో దిగుతామని పశ్చిమ బెంగాల్ సీ ఎం, తృణమూల్ మమతా బెనర్జీ చేశారు.

# కొచ్చర్ దంపతుల అరెస్ట్ చట్ట విరుద్ధం..

## బాంబే హైకోర్టు సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ :** ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ ఐసీఐసీఐ మాజీ ఎండీ కం సీఈఓ చందా కొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్‌లకు బాంబే హైకోర్టు రిలీఫ్ కల్పించింది. లోన్ ఫ్రాడ్ కేసులో కొచ్చర్ దంపతులను సీబీఐ అరెస్ట్ చేయడం చట్ట విరుద్ధమని వ్యాఖ్యానించింది. చందా కొచ్చర్, దీపక్ కొచ్చర్‌లను అరెస్ట్ చేసే విషయంలో చట్టం పట్ల సీబీఐ అధికారులకు గౌరవం లేదని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇది అధికార దుర్వినియోగమేనని కొచ్చర్ దంపతుల అరెస్ట్ చట్ట విరుద్ధం అని జస్టిస్‌లు అనుజా ప్రభుదేశాయ్, ఎఆర్ బోర్కర్ లతో కూడిన డివిజన్ బెంచ్ వ్యాఖ్యానించింది. గతేడాది జనవరిలో మరో బెంచ్ దీపక్ కొచ్చర్‌కు తాత్కాలిక బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. విచారణకు సహకరించడం లేదన్న సీబీఐ వాదనను అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. నిందితులకు మౌనంగా ఉండే హక్కు ఉంటుందని తెలిపింది. వీడియోకాన్-ఐసీఐసీఐ బ్యాంకు రుణం కేసులో 2022 డిసెంబర్ 23న చందాకొచ్చర్, దీపక్ కొచ్చర్ లను సీబీఐ అరెస్ట్ చేసింది. తనను అరెస్ట్ చేయడానికి వ్యతిరేకంగా దీపక్ కొచ్చర్ హైకోర్టును ఆశ్రయించారు. 2023 జనవరి 9న న్యాయస్థానం కొచ్చర్‌కు తాత్కాలిక బెయిల్ మంజూరు చేసింది. సాధారణ అరెస్ట్‌లను నివారించడానికే సీఆర్పీసీలో కొత్తగా 41ఏ సెక్షన్ జత చేశారని దేశ సర్వోన్నత న్యాయస్థానం గుర్తు చేసింది. ఈ నెల ఆరో తేదీన సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ ఈ వ్యాఖ్యలు చేసింది.

# మళ్లీ ఆల్‌టైమ్ హైకి చేరిన నిఫ్టీ..!

## 73వేల మార్క్‌ను దాటిన సెన్సెక్స్..!



**న్యూఢిల్లీ :** వరుసగా ఆరో సెషన్‌లో దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ మళ్లీ 73వేల మార్క్‌ను దాటగా.. జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ మరోసారి జీవితకాల గరిష్ఠానికి చేరు కున్నది. సెన్సెక్స్ మంగళవారం ఉదయం నష్టాల్లో మొదలైంది. అంతర్జాతీయ మార్కెట్లు, ఆసియా మార్కెట్లలోని ప్రతికూల పవనాలతో నష్టాల్లో మొదలయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే ఉదయం సెన్సెక్స్ 72,727.87 పాయింట్ల వద్ద ట్రేడింగ్ మొదలైంది. ఆ తర్వాత కోలుకున్నది. చివరికు వరకు లాభాల్లో కొనసాగింది. ఒక దశలో 72,510.24 పాయింట్ల కనిష్ఠానికి పడిపోయిన సెన్సెక్స్.. 73 ,130.69 పాయింట్ల గరిష్ఠానికి చేరింది. చివరకు 349.24 పాయింట్ల లాభంతో 73,057.40 వ ద్ద ముగిసింది. నిఫ్టీ కిత్రం సెషన్‌తో పోలిస్తే 22,099.20 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఆ తర్వాత పడుతూ లేస్తూ వచ్చిన సూచీలు.. 22,045.85 పాయింట్ల కనిష్ఠాన్ని నమోదు చేసి నిఫ్టీ.. 22,215.60 పాయింట్ల గరిష్ఠాన్ని తాకి గత రికార్డును బ్రేక్ చేసింది. చివరకు 74.70 పా యింట్ల లాభంతో 22,196.95 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో 1,661 షేర్లు పురోగమించగా.. 1,667 షేర్లు క్షీణించాయి. 65 మాత్రం మారలేదు. పవర్ గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బా ్యంక్, ఎన్‌టీపీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్ అత్యధికంగా లాభపడ్డాయి. హీరో మో టోకార్ప్, కోల్ ఇండియా, బజాజ్ ఆటో, ఐషర్ మోటార్స్, టీసీఎస్ నష్టపోయాయి. సెక్టోరల్‌లో బ్యా ంక్, మీడియా, పవర్, రియాల్టీ 0.8 నుంచి 2శాతం చొప్పున వృద్ధి చెందాయి. ఆటో, ఐటీ, మెటల్ దాదాపు ఒక శాతం క్షీణించాయి.

# పరిమితి రూ.1 లక్ష..

## పాత పన్ను డిమాండ్ల ఉపసంహరణపై సీబీడీటీ నిర్ణయం




**న్యూఢిల్లీ :** పాత పన్ను డిమాండ్ల ఉపసంహరణకు సంబంధించి ప్రత్యక్ష పన్నుల కేంద్ర బోర్డు (సీబీడీటీ) ఓ కీలక నిర్ణయం తీసుకున్నది. 2015-16 మదింపు సంవత్సరం వరకున్న చిన్న పన్ను డిమాండ్ల ఉపసంహరణ కోసం ఒక్కో పన్ను చెల్లింపుదారునికి పరిమితిని లక్ష రూపాయలుగా నిర్దేశించింది. ఇటీవలి కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన పథకం ప్రకారం ఈ మేరకు స్పష్టం చేసింది. 2010-11 మదింపు సంవత్సరం కోసం రూ.25,000 వరకున్న ట్యాక్స్ డిమాండ్లను, 2011-12 నుంచి 2015-16 మదింపు సంవత్సరాల కోసం రూ.10,000 వరకున్న ట్యాక్స్ డిమాండ్లను వెనక్కి తీసుకుంటామని ఈ నెల 1న పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రకటన సందర్భంగా మంత్రి సీతారామన్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఒక్కో పన్ను చెల్లింపుదారునికి ఈ ట్యాక్స్ డిమాండ్ల ఉపసంహరణ పరిమితిని మొత్తంగా లక్ష రూపాయలుగా నిర్ణయించినట్టు సీబీడీటీ చెప్తున్నది. అయితే ఐటీ చట్టంలోని టీడీఎస్ లేదా టీసీఎస్ కింద ట్యాక్స్ డిడక్టర్స్ లేదా ట్యాక్స్ కలెక్టర్లకు వచ్చిన డిమాండ్లకు ఈ నిర్ణయం వర్తించదు. ఇకపోతే ట్యాక్స్ డిమాండ్‌లో అసలు, వడ్డీ, జరిమానా లేదా ఫీజు, సర్‌చార్జీ అన్నీ ఈ లక్ష రూపాయల పరిమితి లెక్కలోకే వస్తాయి. కాగా, ఈ ఏడాది జనవరి 31 వరకున్న ఆదాయ పన్ను, సంపద పన్ను, బహుమతి పన్నులకు సంబంధించిన పన్ను డిమాండ్ల బకాయిలనూ ఈ లక్ష రూపాయల గరిష్ఠ పరిమితికి లోబడే పరిగణనలోకి తీసుకుంటామని సీబీడీటీ తెలిపింది.

# రాష్ట్రంలో రెన్యూసిస్ ఇండియా భారీ పెట్టుబడి..

## 6 వేల కోట్లతో ప్లాంట్

**హైదరాబాద్ :** రాష్ట్రంలో భారీ పెట్టుబడి పెట్టడానికి మరో మరో సంస్థ ముందుకొచ్చింది. రూ.6 వేల కోట్ల పెట్టుబడితో రాష్ట్రంలో సోలార్ పీవీ మాడ్యూల్, పీవీ సెల్ తయారీ యూనిట్లను నెలకొల్పడానికి దిగ్గజ సంస్థ రెన్యూసిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ముందుకొచ్చింది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో సోమవారం అధికారిక ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. రాష్ట్ర మంతి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ఐటీ శాఖ ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, కంపెనీ ఉన్నతాధికారులు ఒప్పంద పత్రాన్ని మార్చుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ..ఎలక్ట్రానిక్స్ పరికరాల తయారీని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, ఈ రంగంలోకి మరిన్ని పెట్టుబడులు ఆకట్టుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇందుకోసం సమగ్ర ఇంధన పాలసీని సైతం రూపొందిస్తున్నట్లు మంత్రి చెప్పారు. కర్ణాటక, మహారాష్ట్రలో రెన్యూసిస్‌కు ప్లాంట్లు ఉన్నప్పటికీ, హైదరాబాద్‌లో అతిపెద్ద తయారీ యూనిట్‌ను




నెలకొల్పేందుకు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉన్నదన్నారు. ఈ యూనిట్‌తో హైదరాబాద్ సోలార్ పరికరాల తయారీ హబ్‌గా మారుతున్నదనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తంచేశారు. ఈ ప్లాంట్‌తో వచ్చే ఐదేండ్ల కాలంలో 11వేల మందికి ఉపాధి లభించనున్నది. ఇప్పటికే హైదరాబాద్‌తోపాటు బెంగళూరులో మూడు ఉత్పత్తి కేంద్రాలున్నాయి. అపోలో మైక్రోసిస్టమ్‌కు భూమి పూజ..

హైదరాబాద్‌లోని టీఎస్ఐఐసీ ఏరోస్పేస్ పారులో అపోలో మైక్రోసిస్టమ్స్ సంస్థ ఏర్పాటు చేస్తున్న వెపన్స్ సిస్టమ్స్ ఇంటిగ్రేషన్ యూనిట్ భూమి పూజ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అపోలో మైక్రోసిస్టమ్ యూనిట్ ఏర్పాటుతో వచ్చే మూడేండ్లకాలంలో 4 00 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. తెల ం గాణలో ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో ఎన్నో పరిశ్రమలు వచ్చాయన్నారు. బోయింగ్, ఎయిర్ బస్, శాఫ్రాన్, జీఈ ఏవి యేషన్ వంటి సంస్థలకు హైదరాబాద్ నిలయంగా మారిందని, ఈ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు ఉత్తమ అవార్డులను అందుకుందని వివరించారు.

# ఇక వడ్డీరేట్లు తగ్గుతాయ్..

## రాబోయే ఆర్బీఐ సమీక్షల్లో కోతలు

## : కేంద్ర మంత్రి గోయల్



**న్యూఢిల్లీ :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) రాబోయే ద్రవ్యసమీక్షల్లో వడ్డీరేట్లను తగ్గిస్తుందన్న విశ్వాసాన్ని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయుష్ గోయల్ వ్యక్తం చేశారు. ద్రవ్యోల్బణం అదుపులోనే ఉన్నందున ఇక వడ్డీరేట్ల కోతల దిశగా ఆర్బీఐ నిర్ణయాలుంటాయన్న ఆశాభావాన్ని సోమవారం ఇక్కడ వెలిబుచ్చారు. గత ఏడాది ఫిబ్రవరి నుంచి రెపోరేటును 6.5 శాతం వద్దే ఆర్బీఐ ఉంచుతున్న విషయం తెలిసిందే. అయితే ద్రవ్యోల్బణం అదుపులో ఉన్నదని, దేశ ఆర్థిక మూలాలు సైతం బలంగా ఉన్నాయని గోయల్ అన్నారు. కాగా, రెపోరేటు తగ్గితే అటు కార్పొరేట్ రుణాలు, ఇటు వ్యక్తిగత రుణాలపై వడ్డీభారం దిగిరానున్నది. దీనివల్ల ఈఎంఐలు తగ్గుతాయి. ఏప్రిల్ 5న తదుపరి ద్రవ్యసమీక్ష నిర్ణయాలు రానున్నాయి. గత నెల రిటైల్ ద్రవ్యోల్బణం 5.1 శాతంగా నమోదైంది.

# రేకులపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్..

## 13 మంది విద్యార్థులకు అస్వస్థత



**జోగులాంబ గద్వాల :** ఫుడ్ పాయిజన్‌తో 13 మంది విద్యార్థులు అస్వస్థకు గురైన సంఘటన గద్వాల మండల పరిధిలోని రేకులపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చోటు చేసు కుంది. వివరాల్లోకి వెళ్తే.. మంగళవారం పాఠశాలలో మధ్యాహ్న భోజనం భోజనం చేసిన అనంతరం విద్యార్థులు వాంతులు, కడుపునొప్పి, తలనొప్పితో బాధపడుతుండడంతో వెంటనే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం లేదని డాక్టర్ సౌమ్య తెలిపారు. విషయం తెలుసుకున్న మండల విద్యాధికారి దవాఖానకు చేరుకున్నారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు. విద్యార్థులకు ప్రాథమిక చికిత్స చేసిన అనంతరం వారి ఇండ్లకు పంపించారు.

# వారి నామినేషన్లు తిరస్కరణ..

## ఆ ముగ్గురి ఎన్నిక లాంఛనమే..!



**హైదరాబాద్ :** రాజ్యసభ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ గడువు మంగళవారం సాయంత్రంతో ముగిసింది. తెలంగాణలో 3 స్థానాలకు బరిలో ముగ్గురే మిగలడంతో వారి ఎన్నిక ఏకగ్రీవమైంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నుంచి వద్దిరాజు రవిచంద్ర నామినేషన్లు మాత్రమే మిగిలాయి. శ్రమజీవి పార్టీ తరపున జాజుల భాస్కర్, భోజరాజు కోయల్కర్, ఇండిపెండెంట్ అభ్యర్థిగా కిరణ్ రాథోడ్‌లు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే రాజ్యసభ అభ్యర్థిగా పోటీ చేయాలనుకునే ఒక్కో అభ్యర్థికి మద్దతుగా కనీసం 10 మంది ఎమ్మెల్యేలు సంతకాలు చేయాల్సి ఉంటుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్లపై 10 మంది ఎమ్మెల్యేలు సంతకాలు చేశారు. కానీ మిగిలిన ముగ్గురికి మద్దతుగా ఎమ్మెల్యేలు ఎవరూ సంతకాలు చేయలేదు. దీంతో వారి నామినేషన్లను రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డి తిరస్కరించారు. కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి అనంతరం ఇద్దరు కాంగ్రెస్, ఒక బీఆర్ఎస్ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించనున్నారు.

# సుప్రీంకోర్టు ప్రజాస్వామ్యాన్ని కాపాడింది

## : అరవింద్ కేజ్రీవాల్




**చండీగఢ్ :** క్లిష్ట సమయాల్లో సుప్రీంకోర్ట ప్రజాస్వామ్యాన్ని కాపాడిందని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. చండీగఢ్ మేయర్ ఎన్నికలకు సంబంధించిన కేసులో సర్వోన్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పుపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. మేయర్ ఎన్నిక వివాదానికి సంబంధించిన కేసులో కోర్టు కీలక తీర్పును వెల్లడించింది. సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని చండీగఢ్ మేయర్ ఎన్నిక చెల్లదని, రిటర్నింగ్ అధికారి చట్టవిరుద్ధంగా ప్రవర్తించారని పేర్కొంది. ఆప్ కౌన్సెలర్ కుల్దీప్‌కుమార్‌ను మేయర్‌గా ప్రకటించింది. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి అనిల్ మసీహ్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది.

రిటర్నింగ్ అధికారి ఎన్నికల ప్రక్రి యను అపహాస్యం చేశారన్న సర్వోన్న న్యాయస్థానం.. ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత తమపై ఉందని తెలిపింది. ఇటీవల చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో ఆర్వో తీరు వివా దాస్పదమైన విషయం తెలిసిందే. ఎనిమిది ఓట్లు చెల్లవంటూ బీజేపీ కౌన్సెలర్‌ను మేయర్‌గా ఆర్వో అనిల్ మసీహ్ ప్రకటించారు. ఆర్వో నిర్ణయంపై ఆప్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఓట్ల లెక్కింపునకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీని సుప్రీంకోర్టు పరిశీలి.. తీర్పును వెలువరించింది. అయితే, తీర్పుపై ఆప్ అధ్యక్షుడు కేజ్రీవాల్ సంతోషం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ప్రజాస్వామ్యాన్ని కాపాడిందంటూ ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ పెట్టారు.

# ప్రొటీన్ రిచ్ బ్రేక్‌ఫాస్ట్‌తో ఏకాగ్రత

## : తాజా అధ్యయనంలో వెల్లడి



**హైదరాబాద్ :** ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారం బ్రేక్‌ఫాస్ట్‌గా తీసుకుంటే ఏకాగ్రత పెరగడంతో పాటు కడుపు నిండిన భావన కలుగుతుందని తాజా అధ్యయనంలో వెల్లడైంది. 18 నుంచి 30 ఏండ్లలోపు వయసున్న ఊబ కాయం కలిగిన మహిళలపై ఈ అధ్యయనం నిర్వహించారు. వీరిపై ప్రొటీన్ రిచ్, కార్బోహైడ్రేట్ రిచ్, బ్రేక్‌ఫాస్ట్‌కు దూరంగా ఉండటం వంటి భిన్న పరిస్థితులపై పరిశోధన సాగించారు. అర్హాస్ యూనివర్సిటీ, డెన్మార్క్ చేపట్టిన ఈ పరిశోధనలో ప్రొటీన్ అధికంగా ఉండే బ్రేక్‌ఫాస్ట్‌తో ఏకాగ్రత, తృప్తి భావన పెరిగినట్టు గుర్తించినా బ్రేక్‌ఫాస్ట్ నిలిపివేయడం,

కార్బోహైడ్రేట్స్‌తో కూ డిన బ్రేక్‌ఫాస్ట్ తీసుకోవడంతో పోలిస్తే రోజువారీ సగటు క్యాలరీల విషయంలో తగ్గుదల లేదని గుర్తించారు. కేవలం ప్రొటీన్ అధికంగా ఉన్న అల్పాహారం తీసుకోవడం సరి పోదని, ఇది ఒక్కటే దీటైన పరిష్కారం కాదని అధ్యయన రచయిత, అసిస్టెంట్ ప్రొఫెసర్ మెటీ హన్సెన్ పేర్కొన్నారు. ప్రొటీన్‌తో కూడిన ఆహారంతో కడుపు నిండిన భావన కలగడం బరువు తగ్గేందుకు ఉపయోగపడుతుందని అధ్యయన ఫలితాలు వెల్లడిం చాయని అన్నారు.

## 'సనా'ను సానియా మీర్జా చేసిన పాకిస్తాన్ ఫ్యాన్స్..

# మాలిక్ మూడో భార్యతో..!



పాకిస్తాన్ వెటరన్ ఆల్‌రౌండర్ షోయభ్ మాలిక్ ఇటీవలే టెన్నిస్ స్టార్ సానియా మీర్జాకు విడాకులు ఇచ్చి ఆ దేశ నటి సనా జావేద్‌ను మూడోపెండ్లి చేసుకున్న విషయం తెలిసిందే. గతనెలలో ఈ ఇద్దరూ హడావిడి లేకుండా బంధుమిత్రుల సమక్షంలో వివా హబ ంధంతో ఒక్కటయ్యారు. అయితే సానియాతో విడిపోయినా పాక్ ఫ్యాన్స్ మాత్రం మాలిక్ మాజీ భార్య పేరునే జపిస్తున్నారు. ప్రస్తుతం పాకిస్తాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) లో కరాచీ కింగ్స్ తరఫున ఆడుతున్న మాలిక్ ఆట చూసేందుకు స్టేడియానికి వచ్చిన సనాను 'సానియా మీర్జా' అంటూ అరుస్తూ ఆట పట్టించారు. ఆమె చూస్తున్నదని తెలిసినా పదే పదే 'సానియా.. సానియా' అంటూ అరుస్తూ ఆమెను టీజ్ చేశారు.పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో భాగంగా రెండ్రోజుల క్రితం ముల్తాన్ సుల్తాన్స్, కరాచీ కింగ్స్ మధ్య జరిగిన మ్యాచ్‌ను చూసేందుకు వచ్చిన సనాను మ్యాచ్ చూసేందుకు వచ్చిన అభిమానులు ఆటపట్టించారు. మ్యాచ్ ముగియగానే సనా అక్కడ్నుంచి ఇంటికి వెళ్లిపోతున్న క్రమంలో కొందరు తుంటరి అభిమానులు.. మాలిక్ మాజీ భార్య 'సానియా మీర్జా' అంటూ అరిచారు. ఆ అరుపులు విన్న సనా.. వారి వైపునకు అసహనంగా చూస్తూ అక్కడ్నుంచి వెళ్లిపోయింది. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది.2010లో మాలిక్.. సానియా మీర్జాను పెళ్లి చేసుకున్న విషయం విదితమే. ఈ దంపతులు 2018లో ఇజాన్ మాలిక్‌కు జన్మనిచ్చారు. కానీ గత రెండేండ్లుగా ఎడమొహం పెడమొహంగా ఉంటున్న ఈ జోడీ ఇటీవలే ఆ బంధానికి గుడ్ బై చెప్పింది. గత నెలలో మాలిక్.. సనా జావేద్‌ను రెండో పెండ్లి చేసుకున్నాడు.

## బెంగళూరులో ఆరంభ వేడుకలు..

# చిందేయనున్న బాలీవుడ్ స్టార్ హీరోలు



మహిళల ప్రీమియర్ లీగ్ రెండో సీజన్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది. టోర్నీ మొదల వ్వ డానికి ఇంకా మూడు రోజులే ఉంది. దాంతో, రెండో సీజన్ ఆరంభ వేడుకల్ని ఘనంగా నిర్వహించేందుకు బీసీసీఐ ప్లాన్ చేస్తోంది. ఓపె నింగ్ సెరమొనీలో బాలీవుడ్ స్టార్ హీరోలతో ప్రదర్శన ఏర్పాటు చేస్తోంది. కుర్ర హీరో కార్తిక్ ఆర్యన్ పాటు షేర్షా ఫేమ్ సిద్దార్థ్ మల్హోత్రా స్టేజ్ మీదప్రత్యేక ప్రదర్శన ఇస్తారని డబ్ల్యూపీఎల్ ఎక్స్ ఖతాలో ఓ పోస్ట్ పెట్టింది.'ఇది కింగ్‌డమ్ కాదు. క్వీన్‌డమ్. కార్తిక్ ఆర్యన్, సిద్దార్థ్ మల్హో త్రాలు తమ క్వీన్‌డమ్ కిరీటం కోసం ఫైట్ చేయనున్నారు. చిన్నస్వామి స్టేడియంలో జరిగే టాటా ఐపీఎల్ ఓపెనింగ్ సెరమొనీని జియోసినిమా, స్పోర్ట్స్ 18 ఛానెళ్లలో లైవ్ చూడండి' అని ఆ పోస్ట్‌లో రాసుకొచ్చింది.నిరుడు తొలి సీజన్ ఆరంభ వేడుకలో బాలీవుడ్ హీరోయిన్లు కియరా అద్వానీ, కృతి సనన్, సింగర్ ఏపీ ధిల్లాన్‌లు తమ ప్రదర్శనతో ముంబై స్టేడియాన్ని హోరెత్తించిన విషయం తెలిసిందే. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఫిబ్రవరి 23న డబ్ల్యూపీఎల్ రెండో సీజన్ ఆరంభం కానుంది. సాయంత్రం 6:30 గంటలకు ఓపెనింగ్ సెరమొనీని నిర్వహించనున్నారు. తొలి మ్యాచ్‌లో నిరుడు విజేత ముంబై ఇండియన్స్‌తో ఢిల్లీ క్యాపిటల్స్ తలపడనుంది.మార్చి 15న ఎలిమినేటర్ పోరు.. మార్చి 17న ఫైనల్ నిర్వహించనున్నారు. తొలి సీజన్‌లో ముంబైకే పరిమితమైన డబ్ల్యూపీఎల్.. రెండో సీజన్‌లో రెండు నగరాల్లో జరుగనుంది. ఐదు జట్లు బెంగళూరు, ఢిల్లీ వేదికగా 22మ్యాచ్‌లు ఆడనున్నాయి. అత్యధికంగా బెంగళూరులో 11 మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. మార్చి 4 తర్వాత టోర్నీ మొత్తానికి ఢిల్లీ ఆతిథ్యం ఇవ్వనుంది.

## రంజీ క్వార్టర్ ఫైనల్స్ షెడ్యూల్ ఖరారు..

# నాకౌట్ పంచ్ ఎవరిదో..!




దేశవాళీ క్రికెట్‌లో పాపులర్ అయిన రంజీ ట్రోఫీ తుది అంకానికి చేరింది. లీగ్ దశలో అద్భుతంగా ఆడిన ఎనిమిది జట్లు క్వార్టర్‌కు అ ర్హత సాధించాయి. నాలుగు ఎలైట్ గ్రూప్స్ ను ంచి ముంబై, విదర్భ, కర్నాటక, బరోడా, తమి ళనాడు, సౌరాష్ట్ర, మధ్యప్రదేశ్, ఆంధ్రా జట్లు నాకౌట్ బెర్తు దక్కించుకున్నాయి. దాంతో, మంగళవారం బీసీసీఐ క్వార్టర్ ఫైనల్ తేదీలను ప్రకటించింది.ఫిబ్రవరి 23 నుంచి 27వ తేదీ వరకు క్వార్టర్స్ మ్యాచ్‌లు నిర్వహించనున్నట్టు తెలిపింది. సెమీస్ బెర్తు కోసం ఈ చాంపియన్ జట్ల మధ్య తగ్గపోరు ఖాయమనిపిస్తోంది. నాగ్‌పూర్‌లోని వీసీఏ సివిల్ లైన్స్ స్టేడియం తొలి క్వార్టర్ ఫైనల్‌కు ఆతిథ్యమివ్వనుంది. ఈ మ్యాచ్‌లో రెండుసార్లు చాంపియన్ విదర్భ, 8 సార్లు విజేత కర్నాటకను ఢీకొననుంది.రంజీల్లో తిరుగులేని ముంబైకి రెండో క్వార్టర్స్ పోరులో ఐదు సార్లు చాంపియన్ బరోడా జట్టు సవాల్ విసరనుది. ఈ మ్యాచ్‌కు ముంబైలోని బీకేసి గ్రౌండ్ వేదిక కానుంది. కోయంబత్తూర్‌లోని శ్రీ రామకృష్ణన్ కాలేజీ మైదానంలో జరిగే మూడో క్వార్టర్ ఫైనల్లో తమిళనాడు, సౌరాష్ట్ర జట్లు తాడోపేడో తేల్చుకోనున్నాయి.మధ్యప్రదేశ్ జట్టులైవ్ స్కోర్ కోసం నాలుగో క్వార్టర్ పోరులో మధ్యప్రదేశ్, ఆంధ్రా తలపడనున్నాయి. ఇండోర్‌లోని హెూల్కర్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగనుంది. క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లను ఏ టీవీ ఛానెల్ టెలికాస్ట్ చేయడం లేదు. అయితే.. బీసీసీఐ టీవీతోపాటు జియో సినిమా యాప్, క్రిక్‌బజ్, ఈఎస్పీఎన్ క్రిక్‌ఇన్ఫోలో లైవ్ స్కోర్ తెలుసుకోవచ్చు.

# చెన్నైతో 16 ఏండ్ల ప్రస్థానం..

## 'తాలా'కు జై కొడుతున్న ఫ్యాన్స్



భారత క్రికెట్‌లో మహేంద్ర సింగ్ ధోనీ పేరు ఓ సంచలనం. ఆట గాడిగా, కెప్టెన్‌గా తన ముద్ర వేసిన మహీ టీమిండియాకు మూడు ఐసీసీ ట్రోఫీలు అందించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ లోనూ విజయ వంత మైన సారథిగా పేరు తెచ్చుకున్నాడు. నిరుడు చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు ఐదో ట్రోఫీ కట్టబెట్టి కెప్టెన్‌గా తనకు తిరుగులేదని అనిపించుకున్నాడు.క్రికెట్ దిగ్గజాల్లో ఒకడైన ధోనీ సీఎస్కే నాయకుడిగా 16 ఏండ్లు పూర్తి చేసుకున్నాడు. దాంతో, చెన్నై ఫ్రాంచైజీ ఎక్స్ ఖాతాలో తాలాకు అభినందనలు తెలుపుతూ పోస్ట్ పెట్టింది. 'పదహారేండ్లు ఒకే ఒకపేరు' అనే క్యాప్షన్‌తో ధోనీ కెరీర్‌ను ప్రతిబింబించేలా ఆ పోస్ట్ ఉంది.ముంబై వేదికగా ఫిబ్రవరి 20న ఐపీఎల్ తొలి సీజన్ వేలం జరిగింది. 2007లో సారథిగా భారత్‌కు పొట్టి ప్రపంచకప్ అందించిన ధోనీ కోసం ఫ్రాం చైజీలు ఎగబడ్డాయి. చివరకు సీఎస్కే రూ.9.5 కోట్లకు మిస్టర్ కూల్ కెప్టెన్‌ను కొనుగోలు చేసింది. సీఎస్కే మేనేజ్‌మెంట్ ఆ రోజు తీసుకున్న నిర్ణయం ఐపీఎల్ చరిత్రలో చెన్నై జట్టుకు ఎనలేని గుర్తింపు తెచ్చింది. అనతికాలంలోనే తాలాగా కీర్తించబడిన ధోనీ సీఎస్కేకు 2010లో తొలి ట్రోఫీ సాధించి పెట్టాడు.16వ సీజన్ ట్రోఫీతో సీఎస్కే జట్టుమహీ కెప్టెన్సీలో అద్భుతమైన జట్టుగా ఎదిగిన చెన్నై 2011, 2018, 2021, 2023లో ఐపీఎల్ చాంపియన్‌గా నిలిచింది. అందుకనే ధోనీ అంటే చెన్నై ఫ్రాంచైజీకి, అభిమానులకు ఎనలేని ప్రేమ. అతడు చెపాక్‌లో దిగాడంటే స్టేడియమతా ధోనీ.. ధోనీ నినాదాలతో మార్మోగిపోతోంది. ప్రస్తుతం 41 ఏండ్ల వయసున్న మహీ కెరీర్‌లో చివరి ఐపీఎల్‌కు సిద్ధమవుతున్నాడు. 2024 ఎడిషన్ తర్వాత సీఎస్కేలో తాలా కొనసాగుతాడా? కోచ్‌గా అవతారమెత్తుతాడా? అనే దానిపై స్పష్టత రానుంది.

# త్వరలోనే ఐపీఎల్.. చెన్నైకి కొత్త తలనొప్పి..

# స్టార్ ఆల్‌రౌండర్‌కు గాయం..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్ వచ్చేనెలలో మొదలవనున్న నేపథ్యంలో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్‌కు కొత్త తలనొప్పులు మొదలయ్యాయి. ఆ జట్టు స్టార్ ఆల ‌రౌండర్, గత సీజన్‌లో తన మెరుపులతో చెన్నై ట్రోఫీ దక్కించుకోవడంలో కీలకపాత్ర పోషించిన శివమ్ దూబే.. పక్కటెముకల గాయంతో బాధపడుతున్నాడు. దేశవాళీ క్రికెట్‌లో భాగంగా రంజీ ట్రోఫీలో ముంబైకి ఆడుతున్న దూబే.. రంజీ క్వార్టర్స్ పోరుకు ముందే గాయం కారణంగా మిగిలిన మ్యాచ్‌లకు దూరమైనట్టు తెలుస్తోంది. గాయం పెద్దదైతే చెన్నైకి భారీ షాక్ తప్పదు.30 ఏండ్ల ఈ ముంబై ఆటగాడు రంజీ ట్రోఫీ 2024లో నిలకడగా రాణించాడు. ఈ సీజన్‌లో ఐదు మ్యాచ్‌లు ఆడిన దూబే.. 67.83 సగటుతో 407 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, రెండు అర్థ సెంచరీలూ ఉన్నాయి. అంతేగాక బంతితో 12 వికెట్లు కూడా పడగొట్టాడు. అజింక్యా రహానే సారథ్యంలోని ముంబై టీమ్‌కు దూబే కీలక ఆటగాడు. ముంబై జట్టు క్వార్టర్స్‌కు అర్హత సాధించిన నేపథ్యంలో దూబే దూరమవడం ఆ జట్టుకు ఎదురుదెబ్బే అని చెప్పక తప్పదు. దేశంలో మరే రంజీ టీమ్‌కు సాధ్యం కానంతగా ఏకంగా 41 టైటిల్స్ నెగ్గిన ముంబై.. క్వార్టర్స్‌లో బరోడా టీమ్‌తో తలపడనుంది. ఫిబ్రవరి 23 నుంచి ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ స్టేడియంలో ముంబై బరోడా క్వార్టర్స్ జరుగనుంది.ఐపీఎల్-16లో సీఎస్కే తరఫున ఆడుతూ దూబే.. ఆ జట్టులో అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్లలో డెవాన్ కాన్వే, రుతురాజ్ గైక్వాడ్ తర్వాత మూడో బ్యాటర్‌గా నిలిచాడు. గత సీజన్‌లో దూబే ఏకంగా 35 సిక్సర్లు బాదాడు. ఐపీఎల్-16లో దూబే స్ట్రైక్ రేట్ 158.33గా ఉంది. ఒంటిచేత్తో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేయగల సత్తా ఉన్న దూబే.. ఐపీఎల్ -17 నాటికి కోలుకుంటాడా..? లేదా..?



అన్నది చెన్నై అభిమానులను వేధిస్తున్నది. ఇప్పటికే ఆ జట్టు ఆల్ రౌండర్ డారెల్ మిచెల్ (న్యూజిలాండ్), ముస్తాఫిజుర్ రెహ్మాన్ (బంగ్లాదేశ్)లు గాయాలతో సతమతమవుతున్నారు.

# రాంచీలో రిస్క్ తీసుకోనున్న ఇంగ్లండ్..

# మూడో పేసర్‌గా కెప్టెన్..!

పుష్కర కాలం క్రితం భారత పర్యటనలో 2-1తో సిరీస్ కైవసం చేసుకున్న ఇంగ్లండ్ జట్టు ఈసారి అపసోపాలు పడుతోంది. సుదీర్ఘ ఫార్మాట్‌లో మంచి రికార్డు కలిగిన బెన్ స్టోక్స్ సార థ్యంలోని ఇంగ్లీష్ జట్టు వరుస ఓటములతో అల్లాడుతోంది. నాలుగోదైన రాంచీ టెస్టు నూ ఓడిందంటే సిరీస్ పోయినట్టే. దాంతో, స్టోక్స్ సేన ఆ మ్యాచ్‌లో సర్వశక్తులు ఒడ్డేందుకు సిద్ధమవుతోంది.మరో విషయం ఏంటంటే.. ఈ సిరీస్‌లో ఇప్పటివరకూ బౌలింగ్ చేయని స్టోక్స్ రాంచీ టెస్టులో బంతి అందుకుంటానే వార్తలు వినిపిస్తున్నాయి. ఆరో బౌలర్ కొరత తీర్చేందుకు అతడు సిద్ధంగా ఉన్నాడని అంటున్నారంతా. ఇదే విషయం స్టోక్స్‌ను అడగగా 'నేను ఓకే అని, నో అని చెప్పలేను. అయితే.. కొన్ని విషయాల పట్ల నేను చాలా ఆశావహ దృక్ప థంతో ఉంటాను' అన్నాడు. అతడి మాటలు చూస్తుంటే ఇంగ్ల ండ్ మరో బౌలర్ కోసం చూస్తుందని అనిపిస్తోంది. 'మా కు బౌలింగ్ ఆప్షన్‌గా ఇద్దరు ఉన్నారు. ఓలీ రాబిన్సన్,



గట్ అట్కిన్సన్‌లు మంచి చాయిస్. అయితే.. ఏ నిర్ణయమైనా పరిస్థితులను బట్టి, ఆటగాళ్ల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని తీసుకుంటాం' అని కోచ్ మెక్‌కల్లమ్ వెల్లడించాడు. నిరుడు వన్డే ప్రపంచ కప్ తర్వాత స్టోక్స్ స్వదేశంలో మోకాలి సర్జరీ చేయించుకున్నాడు. దాంతో, భారత పర్యటనకు అతడు దూరమవుతాడని భావించారంతా. కానీ, స్టోక్స్ తక్కువ సమయంలోనే కోలుకొని ఇండియాకు వచ్చేశాడు. ఉప్పల్ టెస్టులో హాఫ్ సెంచరీతో రాణించిన స్టోక్స్.. ఆ తర్వాత వైజాగ్, రాజ్‌కోట్ టెస్టుల్లో తేలిపోయాడు. టాపార్డర్‌లో క్రాలే, డకెట్ ఆడుతున్నా.. మిడిల్ ఆర్డర్‌లో జో రూట్, జానీ బెయిర్‌స్టో పేలవ ఫామ్‌తో నిరాశపరుస్తున్నారు.స్టోక్స్, మెక్‌కల్ల మ్‌కీల కమైన రాంచీ టెస్టులో ఈ ఇద్దరూ టచ్‌లోకి రావాలని ఇంగ్లండ్ కోరుకుంటోంది. మరోవైపు.. భారత జట్టు బుమ్రా లేకుండానే ఆడనుంది. గాయం కారణంగా వైజాగ్, రాజ్‌కోట్ టెస్టులకు దూరమైన కేఎల్ రాహుల్ జట్టుతో కలువనున్నాడు. దాంతో, రజత్ పాటిదార్‌పై వేటు పడే చాన్స్ ఉంది. ఎందుకంటే.. అరంగేట్రం టెస్టు రెండు ఇన్నింగ్స్‌ల్లో సర్ఫరాజ్ ఖాన్ అర్ధ శతకాలతో మెరిశాడు. అందుకని అతడిని మరిన్ని మ్యాచ్‌లు ఆడించే అవకాశముంది.

# క్షవరం అయితే గానీ వివరం తెలిసిరాదంటే ఇదేనేమో..!

# మయాంక్ అగర్వాల్ పోస్ట్ వైరల్

టీమిండియా ఓపెనర్, ప్రస్తుతం దేశవాళీ క్రికెట్‌లో కర్నాటక రంజీ క్రికెట్ జట్టుకు సారథిగా వ్యవహరిస్తున్న మయాంక్ అగర్వాల్ ఇటీవలే విమానంలో కలుషిత నీరు తాగి ఆస్పత్రి పాలైన విషయం తెలిసిందే. అయితే ఆ ఘటనతో రెండు వారాల పాటు ఆటను వదిలేసి ఇంటికే పరిమి తమైన అగర్వాల్.. విమాన ప్రయాణాల్లో సొంత వాటర్ బాటిల్ క్యారీ చేస్తున్నాడు. మళ్లీ విమా నంలో నీళ్లు తాగితే లేనిపోని తలనొప్పులు ఎందుకనుకున్నాడో ఏమో గానీ అగర్వాల్.. విమా నంలో వెళ్తూ తన సొంత బాటిల్‌ను చూపుతున్న ఫోటోను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశాడు.రంజీ ట్రోఫీలో భాగంగా త్రిపురతో అగర్తలాలో మ్యాచ్ ముగిసిన తర్వాత తిరుగు ప్రయాణంలో అతడు విమానంలో కలుషిత నీటిని తాగడంతో అతడి నోటితో పాటు గొంతులో తీవ్ర మంట రావడంతో ఆస్పత్రి పాలయ్యాడు. మూడు రోజుల పాటు ఆస్పత్రిలోనే ఉన్న అగ ర్వాల్.. ఆ తర్వాత బెంగళూరుకు తిరిగొచ్చి రెండువారాల పాటు విశ్రాంతి తీసుకున్నాడు. రంజీ ట్రోఫీలో భాగంగా కర్నాటక జట్టు క్వార్టర్స్ చేరిన నేపథ్యంలో అతడు హుబ్లీ నుంచి నాగ్‌పూర్‌కు విమానంలో వెళ్తుండగా వాటర్ పౌచ్‌ను పట్టుకున్న ఫోటోను ట్విటర్‌లో అప్‌లోడ్ చేశాడు. 'రిస్క్ అస్సలు తీసుకోవద్దు' అంటూ ఆ ఫోటోకు క్యాప్షన్ ఇచ్చాడు. ఈ ఫోటో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. క్షవరం అయితే గానీ వివరం అర్థం కాలేదంటే ఇదేనేమో అంటూ ఫ్యాన్స్ ఫన్నీ కామెంట్స్ పెడుతున్నారు.ఇదిలాఉండగా రంజీ ట్రోఫీలో లీగ్ దశలో ఏడు మ్యాచ్‌లు ఆడి మూడింట గెలిచి ఒకదాంట్లో ఓడింది. మూడు మయాచ్‌లు డ్రా అయ్యాయి. పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉన్న కర్నాటక క్వార్టర్స్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది. ఎలైట్ గ్రూప్ సి లో ఉన్న



కర్నాటక.. తమిళనాడు తర్వాత రెండో స్థానంలో నిలిచింది. క్వార్టర్స్‌లో కర్నాటక.. తమ తొలి మ్యాచ్‌ను ఈనెల 23న విదర్భతో ఆడనుంది.

# ఐపీఎల్ మొదలయ్యేది అప్పుడే..

# తేల్చేసిన చైర్మన్

ప్రపంచ క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని వేచిచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్ వచ్చే నెలలో మొదల వుతుందని బీసీసీఐ ఇదివరకే స్పష్టతనిచ్చినా తేదీ విషయంలో మాత్రం ఇంకా క్లారిటీ రాలేదు. ఈ ఏడాది దేశంలో సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఐపీఎల్‌ను రెండు దఫాలుగా జరిపిస్తారని ఊహాగానాలు వినిపిస్తున్నా ప్రారంభ తేదీ మాత్రం ఇంకా వెలు వడలేదు. అయితే తాజాగా ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ ఈ టోర్నీ ప్రారంభమయ్యే తేదీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. మార్చి 22 నుంచి 17వ సీజన్‌ను చెన్నై



వేదికగా మొదలుపెట్టనున్నట్టు ధుమాల్ తెలిపాడు. ఐఎఎన్ఎస్‌తో అరుణ్ ధుమాల్ మాట్లాడుతూ.. 'మార్చి 22 నుంచి ఐపీఎల్ -17ను ఆరంభించాలని మేం ప్రణాళికలు సి ద్ధం చేశాం. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంతో పాటు ప్రభుత్వ ఏజెన్సీలతోనే సమన్వయం చేసుకుంటున్నాం. టోర్నీలో కొంత షెడ్యూల్‌ను ముందు విడుదల చేస్తాం. ఈ సీజన్‌లో మ్యాచ్‌లు మొత్తం భారత్‌లోనే జరుగుతాయి..' అని తెలిపాడు.ధుమాల్ వ్యాఖ్యలను బట్టి చూస్తే ఈ సీజన్‌లో తొలి అంచె షెడ్యూల్‌ను ముందుగా ప్రకటించి ఆ తర్వాత జనరల్ అవకాశముంది.

# ఆ సమయం చాలా కష్టంగా సాగింది..

## విడాకులపై పరోక్షంగా స్పందించిన సమంత



టాలీవుడ్ క్యూట్ కపుల్‌గా పేరు పొందిన సమంత అక్కినేని నాగచైతన్య తమ వైవాహిక బంధానికి ముగింపు పలికిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఎవరి పనుల్లో వారు బిజీగా గడుపుతున్నారు. సామ్.. గత కొన్ని రోజులుగా మయోసైటిస్ బాధపడుతున్న విషయం తెలిసిందే. దాన్నుంచి పూర్తిగా కోలుకునేందుకు సినిమాల నుంచి బ్రేక్ తీసుకుంది. ఇప్పటికే చేతిలో ఉన్న ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేసుకుని తన ఆరోగ్యంపై పూర్తిగా దృష్టి సారించింది. అనారోగ్య సమస్యల గురించి అందరికీ అవగాహన కల్పించేందుకు ఒక పాడ్ కాస్ట్ కూడా ప్రారంభించింది.అందులో తన పర్సనల్ లైఫ్ విషయాలను కూడా షేర్ చేసుకుంటోంది. ఈ క్రమంలోనే నాగ చైతన్యతో విడాకుల సందర్భాన్ని పరోక్షంగా గుర్తు చేసుకుంది. మయోసైటిస్‌కు సరిగ్గా ఏడాది ముందు తనకు ఎంతో కష్టంగా గడిచిందని తెలిపింది. 'ఈ సమస్య (మయోసైటిస్) రావడానికి సరిగ్గా ఏడాది ముందు నాకు ఎంతో కష్టంగా గడిచింది. అప్పుడు నాకు బాగా గుర్తుంది. నేను నా మేనేజర్ హిమాంక్‌తో కలిసి ముంబై నుంచి ప్రయాణిస్తున్నా. ఆ సమయంలో నాకు చాలా ప్రశాంతంగా, రిలాక్స్‌డ్‌గా అనిపిస్తోందని తనతో చెప్పాను. నేను ఇప్పుడు హాయిగా ఊపిరి పీల్చుకోగలుగుతున్నాను, తృప్తిగా నిద్రపోగలుగుతున్నాను, లేచి నా పనిపై దృష్టి పెట్టగలుగుతున్నాను అని అనిపించే లోపే ఈ అనారోగ్యం నాపై దాడి చేసినట్లు తెలిసింది' అంటూ సామ్ చెప్పుకొచ్చింది. మయోసైటిస్ రావడానికి సరిగ్గా ఏడాది ముందు సమంత.. చైతన్యతో విడాకులు ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో దాన్ని ఉద్దేశించే సామ్ అప్పుడు చాలా కష్టంగా గడిచిందని అంటూ పరోక్షంగా చెప్పుకొచ్చినట్లుంది.



# ఐఏఎఫ్ అధికారిగా అదరగొట్టిన వరుణ్‌తేజ్..

## ఆపరేషన్ వాలెంటైన్ ట్రైలర్ విడుదల




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటించిన తాజా చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్ . శక్తి ప్రతాప్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో మానుషి చిల్లర్ హీరోయిన్‌గా నటించింది. భారత వైమానిక దళ ధైర్య సాహసాలు, త్యాగాలను ఆవిష్కరిస్తూ యథార్థ సంఘటనల ఆధారంగా 'ఆపరేషన్ వాలెంటైన్' చిత్రాన్ని తెరకెక్కించారు. మార్చి 1వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్ర బృందం ట్రైలన్‌ను విడుదల చేసింది తెలుగులో ఈ మూవీ ట్రైలర్‌ను టాలీవుడ్ పవర్ స్టార్ రామ్ చరణ్ విడుదల చేయగా.. హిందీలో సల్మాన్ ఖాన్ రిలీజ్ చేశారు. రామ్ చరణ్ ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేస్తూ తన తమ్ముడు వరుణ్ తేజ్‌పై ప్రశంసలు కురిపించారు. 'ఎప్పుడూ ప్రయోగాలు చేస్తూ గర్వించేలా చేస్తుంటావ్. ఈ సారి ఇండియా అంతా గర్వపడే సినిమా చేశావ్' అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ ట్రైలర్‌లోని సీన్లు, విజువల్స్, యాక్షన్ సీన్స్ చూస్తే రోమాలు నిక్కబొడుచుకోవాల్సిందే. ఎయిర్‌ఫోర్స్ అధికారిగా వరుణ్ తేజ్ చేసిన సాహసాలు ఈట్రైలర్‌లో కళ్లకు కట్టినట్లు చూపించారు. ముఖ్యంగా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ శిబిరంపై జరిగిన దాడిన, తర్వాత భారత వైమానిక సైన్యం తిరుగుబాటు వంటి సన్నివేశాలతో ఈ ట్రైలర్ ఆద్యంతం ఆసక్తిగా ఉంది.ఈ చిత్రంలో వరుణ్ ఐఏఎఫ్ అధికారిగా నటిస్తుండగా, రాడార్ ఆఫీసర్‌గా మానుషి చిల్లర్ కనిపించనుంది. మంచినటిగా గుర్తింపు తెచ్చుకున్న రుహానీశర్మ కూడా ఇందులో కీలక పాత్ర పోషిస్తోంది. సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్, రినైసన్స్ పతాకాలపై సందీప్ ముద్దా ఈ చిత్రాన్ని నిర్మించారు.

# గేమ్ ఛేంజర్‌లో రామ్‌నందన్‌గా రామ్‌చరణ్..

## అభిమానులకు కన్నులపండుగగా క్లైమాక్స్



వంద సినిమాల్లో వంద పాత్రలు పోషించినా.. గుర్తుండిపోయే పాత్రలు మాత్రం అయిదారులోపే ఉంటాయి. చిన్న హీరోల విషయంలోనే కాదు, పెద్ద పెద్ద సూపర్‌స్టార్ల విషయంలోనూ ఇదే పరిస్థితి. అయితే, అరుదుగా దొరికే పాత్రల్ని అద్భుతంగా పోషించడంలోనే ఉంటుంది అసలైన ప్రతిభ. అవి సదరు నటుడ్ని చిరస్థాయిగా జనహృదయాల్లో నిలిచేలా చేస్తాయి.

ప్రస్తుతం 'గేమ్ ఛేంజర్'లో రామ్‌చరణ్ చేస్తున్న పాత్ర కూడా దాదాపు అలాంటిదే. ఇందులో చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్నాడు. రెండూ పొంతన లేని పాత్రలు. అందులో ఒక పాత్ర నేటి యువతరానికి ప్రతీకగా నిలిచేదైతే.. మరో పాత్ర 70, 80ల్లో పాత్ర. రెండు పాత్రల ఆహార్యాలు కూడా పూర్తి భిన్నంగా ఉంటాయి. ఇందులో రామ్‌చరణ్ పోషిస్తున్న పాత్ర పేరు 'రామ్ నందన్' అని తెలుస్తున్నది.విభిన్న కోణాల్లో భావోద్వేగపూరితంగా ఈ పాత్ర సాగుతుందని తెలుస్తున్నది. అలాగే పతాక సన్నివేశం అభిమానులకు కనులపండుగగా ఉంటుందని సమాచారం. 'ఒకేఒక్కడు' స్థాయి కథ, కథనాలతో దర్శకుడు శంకర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని సమాచారం.

రాజకీయ నేపథ్యంలో సాగే ఈ ఎమోషనల్ మూవీలో పీరియాడికల్ నేపథ్యంలోపాటు, ప్రేమ, స్నేహం, నమ్మకద్రోహం, ప్రతీ కారం, సామాజిక సమస్యలు.. అన్నీ మిళితమై ఉంటాయని వినికిడి. కైరా అద్వాణీ, అంజలి కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో సునీల్, శ్రీకాంత్, ఎస్.ఎ.సూర్య కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: ఎస్.జె.తమన్, బుర్రా.

# చిత్ర పరిశ్రమలో విషాదం..


## గుండెపోటుతో ప్రముఖ నటుడు మృతి



చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. టెలివిజన్ నటుడు రుతురాజ్ సింగ్ గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయాడు. ప్రస్తుతం ఆయన వయసు 59. ఈ విషయాన్ని ఆయన సన్నిహితులు ధృవీకరించారు. అనారోగ్యం కారణంగా ఇటీవలే ఆసుపత్రిలో చేరిన రుతురాజ్ కోలుకుని ఇంటికి వచ్చాడని, అయితే ఆయన మరోసారి అస్వస్థతకు గురికావడంతో ఆసుపత్రికి తరలించేలోపే గుండెపోటుతో ప్రాణాలు విడిచినట్లు వెల్లడించారు.'రుతురాజ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ప్యాంక్రియాటిక్ సమస్యల కారణంగా 15 రోజుల క్రితం ఆసుపత్రిలో చేరాడు. అక్కడ కోలుకొని కొన్ని రోజుల క్రితమే ఇంటికి తిరిగి వచ్చాడు. నిన్న అతను అస్వస్థతకు గురికావడంతో ఆసుపత్రికి తరలించారు. కానీ ఆసుపత్రికి వెళ్లేలోపే గుండెపోటుతో అతడు ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధారించారు' అని రుతురాజ్ సన్నిహితులు తెలిపారు. అర్ధరాత్రి 12:30 గంటలకు ప్రాణాలు విడిచినట్లు పేర్కొన్నారు. నటుడి మరణవార్త తెలుపుతున్నారు.


# దీపికా పదుకోన్ తల్లి కాబోతుందా?

## సోషల్‌మీడియాలో న్యూస్ వైరల్!



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకోన్ తల్లి కాబోతుందని ఇప్పుడు జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇటీవల లండన్‌లో జరిగిన బాఫ్టా అవార్డుల కార్యక్రమంలో దీపిక బంగారు వర్ణపు చీరలో తళుక్కున మెరిసింది. ఆ ఈవెంట్ ఫొటోలు చూసిన తర్వాతనే దీపిక ప్రెగ్నెంట్ అనే వార్తలు మొదలయ్యాయి.లండన్‌లో జరిగిన బ్రిటీష్ అకాడమీ ఆఫ్ ఫిలిం అండ్ టెలివిజన్ ఆర్ట్స్ (బాఫ్టా) అవార్డుల కార్యక్రమంలో దీపిక హోస్ట్‌గా పాల్గొంది. ఆ ఈవెంట్‌లో దీపిక బంగారు, వెండి వర్ణంలో ఉన్న చీరలో కనిపించింది. రెడ్ కార్పెట్‌పై నడుస్తున్న సమయంలో ఆమె చీర పట్టుకున్న విధానం ఫ్యాన్స్‌లో పలు సందేహాలు లేవనెత్తింది. దీపిక నడక తీరు గమనించిన నెటిజన్లు.. బేబీ బంప్స్ దాస్తుందేమోనని అనుమానం వ్యక్తం చేశారు. రీసెంట్‌గా లండన్ నుంచి ముంబై తిరిగొచ్చిన తర్వాత కూడా దీపిక.. వదులుగా ఉండే ఔట్‌ఫిట్‌లోనే కనిపించింది. దీంతో కచ్చితంగా దీపిక ప్రెగ్నెంట్ అయి ఉంటుందని ఫిక్సయి పోతున్నారు. బేబీ పదుకోన్ తప్పకుండా వస్తుం దని సోషల్ మీడియా వేదికగా కామెంట్లు పెడు తున్నారు. కాగా, దీపిక పదుకోన్ ప్రెగ్నెంట్ అనే వార్తలను ది వీక్ మ్యాగజైన్ కూడా ధ్రువీకరించింది.కాగా, బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్‌ను 2018లో దీపిక ప్రేమించి పెండ్లి చేసుకుంది. 2013లో రిలీజైన రామ్‌లీలా సినిమాలో వీరిద్దరూ తొలిసారి కలిసి నటించారు. ఆ సినిమా సమయంలోనే వీరిద్దరూ ప్రే మలో పడ్డారు. ఆ తర్వాత బాజీరావ్ మస్తానీ, పద్మావత్ సినిమాల్లో కలిసి నటించారు. దాదాపు ఆరేండ్ల ప్రేమాయణం తర్వాత వీరిద్దరూ వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ఇప్పుడు మళ్లీ ఆరేండ్ల తర్వాత దీపిక-రణ్‌వీర్ దంపతులు పిల్లలను కనబోతున్నట్టుగా వార్తలు వస్తున్నాయి. మరి ఈ ప్రచారంలో నిజమెంత ఉందో తెలియాలంటే కొద్దిరోజులు ఆగాల్సిందే.

# రకుల్ ప్రీత్ ఫస్ట్ రెమ్యునరేషన్ మరీ అంత తక్కువా !



రకుల్ ప్రీత్ సింగ్ పెండ్లి దగ్గరపడింది. తన ప్రియుడు జాకీ భగ్నానీతో ఈ నెల 21న మూడు ముళ్లు వేయించుకోనుంది. గోవాలో రంగరంగ వైభవంగా వీరి పెండ్లి జరగనుంది. ఈ సందర్భంగా మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన లైఫ్ జర్నీని గుర్తు చేసుకుంది. మోడలింగ్ నుంచి కెరీర్ మొదలు పెట్టి స్టార్ హీరోయిన్‌గా ఎదగడానికి పడిన కష్టాలను, ఆ సమయంలో తనకు అండగా నిలబడిన వారిని తలచుకుంది. ఈ క్రమంలో తను మొదట అందుకున్న పారితోషికం వివరాలను కూడా వెల్లడించింది. తన కెరీర్ మోడలింగ్‌తో ప్రారంభమయ్యిందని రకుల్ ప్రీత్ సింగ్ గుర్తు చేసుకుంది. మోడలింగ్ సమయంలో తాను మొదటగా రూ.5వేల రెమ్యునరేషన్‌ను అందుకున్నట్లు తెలిపింది. మోడలింగ్‌లో ఓనమాలు మొదలుపెట్టినప్పటి నుంచి ఈ స్థాయికి చేరుకోవడానికి ప్రధాన కారణం తన తల్లిదండ్రులు, సన్నిహితులు మాత్రమేనని చెప్పింది. ముఖ్యంగా తాను ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినప్పటి నుంచి తనకు 25 ఏండ్ల వచ్చే దాకా వాళ్ల అమ్మ ఎప్పుడూ తోడునీడగా ఉందని రకుల్ తెలిపింది. అదే వాళ్లు తనకు అండగా లేకపోయి ఉంటే ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సి వచ్చేదని చెప్పుకొచ్చింది.ఒకప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన రకుల్ ప్రీత్ సింగ్‌కు తెలుగులో చాలాకాలంగా ఒక్క హిట్టు కూడా లేదు. రారండోయ్ వేడుక చూద్దాం సినిమా తర్వాత ఆమె నటించిన ఒక్క సినిమా కూడా బాక్సాఫీస్ దగ్గర మ్యాజిక్ చేయలేకపోయింది. దీంతో తెలుగు సినిమాలకు గుడ్‌బై చెప్పి బాలీవుడ్‌పై ఫోకస్ చేసింది. మధ్యమధ్యలో తమిళంలోనూ కొన్ని చిత్రాలు చేసింది. రీసెంట్‌గా శివకార్తికేయన్‌తో కలిసి ఆయలాన్ సినిమాలో నటించి మెప్పించింది. ప్రస్తుతం రకుల్ చేతిలో ఇండియన్ 2తో పాటు మేరీ పత్నీ కా రీమేక్ అనే బాలీవుడ్ చిత్రం ఉంది.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com